RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :113 | జనవరి 11 శనివారం 2025 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల
2లో



## సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్
23 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్
2లో



2లో

## నెక్నాంపూర్ చెరువులో ఆక్రమణల కూల్చివేత
అక్రమ కట్టడాలను కూల్చేసిన హైడ్రా



## అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా ?

హైదరాబాద్:,మనసాక్షి: గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం మిగతా 2లో

- ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా ప్రత్యేక పరిమితులా
- గేమ్‌ఛేంజర్ టిక్కెట్ ధరల పెంపు, షోలపై హరీష్ రావు విమర్శలు



- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

“ పేదల సంక్షేమం.. రాష్ట్ర అభివృద్ధి మా ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివి. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే నమ్మకం, విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. మీరే ప్రభుత్వానికి అసలైన ప్రతినిధులు. మీ నిర్ణయాత్మక పాత్రతోనే ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయి. మీరు ఎప్పటికప్పుడు పనితీరును మెరుగుపరుచుకోవాలి. కొంతమంది కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పని చేయాలనుకుంటున్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలో చెప్పినా కూడా వెళ్లడం లేదు. ఆ తీరు మార్చుకోండి.

- సీఎం రేవంత్

# 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'



2లో

ఆదివాసీల విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలుప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాల కల్పన ఆదివాసీల మాతృభాషలో విద్యకు అధ్యయనం ఆదివాసీలపై ఉద్యమ కేసులు తొలగించేందుకు చర్యలు ఆదివాసీ సంఘాల నేతలో సమావేశంలో సీఎం నిర్ణయం

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఎసిబి దూకుడు



2లో..

హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి విచారణ

నిధుల విడుదలకు అనుమతులపై ప్రశ్నలు

## యాదగిరిగుట్టలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



యాదాద్రి భువనగిరి:,**మనసాక్షి:** యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహా స్వామి వారిని దర్శించు కునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయం వద్ద బారులు తీరారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నారు. ఉదయం 5:15 నిమిషాలకు గరుడ వాహనంపై యాదగిరీశుడు ఉత్తరద్వార దర్శన మిచ్చారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షపుష్పార్చన, ఆర్జిత సేవలు రద్దు చేశారు. అలాగే నేటి నుంచి ఈ నెల 15 వరకు యాదగిరిగుట్టలో అధ్యయనోత్సవాలు నిర్వహిస్తారు. 6 రోజుల పాటు అలంకార సేవల్లో లక్ష్మీనరసింహా స్వామి భక్తులకు దర్శనమివ్వనున్నారు.



2లో..

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్
మారనున్న మెట్రో ముఖచిత్రం

# ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించిన ఆశా కార్యకర్తలు

**హైదరాబాద్:,మనసాక్షి:** రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఉద్యమబాట పట్టారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యలపై శాసనసభలో చర్చించాలని కోరుతూ.. ఈనెల జనవరి 10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాలు, చేపట్టాలని ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో పిలుపునిచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. ఆశాల పట్ల ప్రభుత్వ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని ఇంటిని ముట్టడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగభద్రత కోసం పదిహేడేళ్లుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.

జాబ్‌చార్ట్ లేకుండా నిర్ణీత పనే కాకుండా సర్వేలకు, ఇతర పనులకు వినియోగిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





## బస్సు టికెట్ ధరకే విమాన ప్రయాణం
2లో..

# నెక్నాంపూర్ చెరువులో ఆక్రమణల కూల్చివేత

**హైదరాబాద్:** నగరంలోని మణికొండలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్‌లో ఆక్రమణలను కూల్చివేసింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన నాలుగు విల్లాలను నేలమట్టం చేసిన హైడ్రా సిబ్బంది.. మరికొన్ని విల్లాలను కూల్చివేయడానికి సన్నద్ధమయ్యారు. అయితే నెక్నాంపూర్ చెరువును కబ్జా చేయడంతో గతంలో రెవన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు కూల్చివేశారు. మూడు సార్లు కూల్చివేసినా మళ్లీ అక్రమ నిర్మాణాలు వెలిశాయి. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు కూల్చివేతలు సాగుతున్నాయి. అలాగే విల్లాలను నిర్మించిన బిల్డర్లపైన హైడ్రా కేసు నమోదు చేసింది. నెక్నాంపూర్ చెరువుపై అక్రమంగా నిర్మించిన దాదాపు 10కి పైగా విల్లాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. గతంలో కూల్చివేతలు చేసినప్పటికీ తిరిగి నిర్మాణాలు చేయడంపై హైడ్రా అధికారులు సీరియస్ అయ్యారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చినటువంటి నేపథ్యంలో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా ఈరోజు కూల్చివేతలను చేపట్టింది హైడ్రా. దాదాపు నాలుగు విల్లాలను కూల్చివేసిన అధికారులు... మరో పది విల్లాలను కూల్చివేయనున్నట్లు తెలుస్తోంది. నెక్నాంపూర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఈ నిర్మాణాలు వెలిశాయి. గతంలో టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు, రెవన్యూ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఆ తరువాత తిరిగి నిర్మాణాలు వెలిశాయి. మూడు సార్లు కూల్చివేతలు జరిగినప్పటికీ స్థానిక అధికారులను మేనేజ్ చేసుకుని అక్రమ నిర్మాణాలను చేస్తున్నారంటూ స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ విల్లాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం హైడ్రా కమిషన్ రంగనాథ్ అక్కడకు చేరుకుని నెక్నాంపూర్ చెరువుకు సంబంధించిన లేఅవుట్‌లను పరిశీలించారు. ఎంత మేరకు అక్రమాలు జరిగాయనేదానిపై పూర్తి వివరాలు సేకరించిన తర్వాత.. స్థానిక అధికారులు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఇటీవల కాలంలో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. నగర శివారులో ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లపై హైడ్రా ఫోకస్ పెట్టింది. హైదరాబాద్ శివారు నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వాటిపై యాక్షన్ తీసుకోవాలని ఇప్పటికే హైడ్రా అధికారులకు హైడ్రా చీఫ్ కీలక ఆదేశాలు చేశారు. అందులో భాగంగానే మణికొండ నెక్నాంపూర్ చెరువులో వెలసిన అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు రావడంతో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది.

# 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'

**హైదరాబాద్:** ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం



సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జి

మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల

**తెలంగాణకు రూ.3,637 , ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు**

న్యూఢిల్లీ: దేశంలోని వివిధ రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త చెప్పింది. పన్నుల్లో వాటా కింద తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు నిధులను విడుదల చ ఏసింది. దేశంలోని 28 రాష్ట్రాలు/యూటీలకు కలిపి జనవరి నెలకు మొత్తం రూ.1,73,030 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో తెలంగాణకు రూ.3,637 కోట్లు, ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,002 కోట్లు ఇచ్చింది. మూలధన వ్యయం, అభివృద్ధి, సంక్షేమానికి నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొంది. కాగా.. గత నెల(డిసెంబర్)లో రూ. 89,086 కోట్లను పన్నుల్లో వాటా కింద రాష్ట్రాలకు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే.

# సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్

హైదరాబాద్: హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్లో భాగంగా రూ. 5.29 కోట్ల మోసాలకు పాల్పడ్డ 23 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు పోలీసులు. ఈ సైబర్ చీటర్స్ ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఉంటూ సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు పోలీసులు. తెలంగాణలో వీరిపై 30 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు పోలీసులు. పోలీసులు అరెస్ట్ చేసిన కేటుగాళ్లు దేశవ్యాప్తంగా 328 కేసుల్లో నిందితులుగా ఉన్నారని.. ఇన్వెస్ట్మెంట్, డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, ఏపీకే, జాబ్ ఫ్రాడ్ కేసుల్లో మోసాలకు పాల్పడ్డట్లు తెలిపారు పోలీసులు. 70 ఏళ్ళ బాధిత వృద్ధుడు మొబైల్ హ్యాక్ అయ్యి రూ1.9 కోట్లు మోసపోయాయని ఫిర్యాదు చేయగా.. ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు పోలీసులు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం అంటూ మొబైల్ కి వచ్చే మెసేజ్ లలో ఉన్న లింకులను ఎట్టి పరిస్థితిలో క్లిక్ చేయొద్దని.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేసి ఓటీపీలు వంటి కీలక సమాచారాన్ని ఇవ్వొద్దని సూచించారు పోలీసులు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్ మారనున్న మెట్రో ముఖచిత్రం



**హైదరాబాద్** : గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్‌ను అనుసంధానం చేస్తూ 36 వరకు రోడ్డు మార్గాలు, నాలుగు చోట్ల రైలు మార్గాలు ఉన్నాయి. రోడ్డు, రైలు మార్గాలతో పాటు మెట్రో మార్గం కలిస్తే భవిష్యత్ ప్రజా రవాణా వ్యవస్థ మెరుగ్గా ఉండే అవకాశాలున్నాయి. ఆ దిశగానే సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర హైదరాబాద్ వైపు రెండు మెట్రో కారిడార్లు, దక్షిణ హైదరాబాద్ వైపు మరో కారిడార్‌కు డీపీఆర్‌లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో మెట్రోరైలు సౌకర్యం ఔటర్ రింగు రోడ్డును దాటి నగర శివారు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు మొదటి దశలోని జేబీఎస్ నుంచి ఎంబీజీఎస్ మార్గంలో 11 కిలోమీటర్లు ప్రస్తుతం నగరవాసులకు అందుబాటులో ఉంది. రెండో దశలో చేపట్టబోయే జేబీఎస-శామీర్‌పేట (22 కి.మీ), ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), చాంద్రాయణ గుట్ట నుంచి ఇన్నర్ రింగు రోడ్డు మీదుగా ఆరాంఘర్, శంషాబాద్ టౌన్, శంషాబాద్ ఎయిర్‌పోర్టు లోపలి వరకు (35 కి.మీ), అదేవిధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ(ఫ్యూచర్ సిటీ) వరకు (40 కి.మీ).. ఇలా మొత్తం 115 కిలోమీటర్ల మెట్రో మార్గం ఉత్తర దిక్కున ఉన్న శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డు నుంచి దక్షిణ దిక్కున ఉన్న ఫోర్త్ సిటీతో అనుసంధానం అవుతుంది. దీంతో గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ 158 కిలోమీటర్ల మేర ఉన్న ఔటర్ రింగు రోడ్డుకు ఉత్తరాన ఉన్న శామీర్‌పేట నుంచి సికింద్రాబాద్, ముషీరాబాద్, ఎంజీబీఎస్, చార్మినార్ మీదుగా చాంద్రాయణగుట్ట, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుంచి ఫోర్త్ సిటీ వరకు మెగా మెట్రో కారిడార్ అవతరించనుంది. హైదరాబాద్ మహానగరంలో ఉత్తర-దక్షిణ దిక్కులను కలిపే మెగా మెట్రో కారిడార్‌లో ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్ స్టేషన్‌లు, ఎంఎంటీఎస్, ఎక్స్‌ప్రెస్ రైళ్లు రాకపోకలు సాగించే సికింద్రాబాద్, ఫలక్‌నుమా, బుద్వేల్, శంషాబాద్, అల్వాల్, బొల్లారం వంటి రైల్వే స్టేషన్‌లతో అనుసంధానం అవుతుంది. ఇక అత్యంత కీలకమైంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా విమానాల నెట్‌వర్క్ కలిగిన విమానాశ్రయంతో కూడా ఈ మెట్రో కారిడార్ కలిస్తే అన్ని రకాల ప్రజా రవాణా వ్యవస్థలు ఒకే మార్గంలో ఉండనున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ప్రాంతాలను కలపడమే కాకుండా నివాస, వ్యాపార వాణిజ్య కేంద్రాలను, ఔటర్ రింగు రోడ్డు ఇంటర్‌చేంజ్ కేంద్రాలను కలిపేలా మెగా మెట్రో మార్గం అందుబాటుకి వస్తే హైదరాబాద్ మహానగరంలో ప్రజా రవాణా వ్యవస్థ ముఖ చిత్రం సమూలంగా మారిపోనుంది.

# అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా ?

తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందన్నారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రెడ్డి.. రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు'

అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ది చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రకటించారు.'గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల

పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు. మరో పసివాడు ఇంకా

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే

ఎందుకు ఈ యూ టర్న్ తీసుకున్నారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి' అని హరీష్ రావు ప్రశ్నించారు.

# ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఎసిబి దూకుడు



**హైదరాబాద్:** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణ కొనసాగింది. శుక్రవారం దాదాపు 6 గంటలుగా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను పరిశీలించిన ఏసీబీ అధికారులు వాటిని బీఎన్ఎల్ రెడ్డి ముందు ఉంచి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు రూ.55 కోట్లు రిలీజ్ చేయడంలో బీఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. ఈ మేరకు నేడు విచారణ చేపట్టింది. అయితే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేసినట్లు విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు. నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

# రాష్ట్ర ప్రజలకు ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు

**నెల్లూరు:** రాష్ట్ర ప్రజలందరికీ ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలోని అన్ని వైష్ణవ దేవాలయాల్లో పండుగ ఘనంగా జరుగుతోందన్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటన చాలా బాధకరమన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధని వ్యక్తం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు రూ.2లక్షల కోట్లకుపైగా నిధులు సాధించి, అభివృద్ధిని ఆరంభించారని.. కానీ అందరూ ఆనందంగా ఉన్న సమయంలో ఇలాంటి ఘటన బాధాకరమన్నారు. విషయం తెలిసిన వెంటనే తనతో పాటు సహచర మంత్రులందరం కలిసి తిరుపతి చేరుకుని మృతుల కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూశామన్నారు. మృతుల్లో నలుగురు ఏపీ, ఒకరు తమిళనాడు, మరొకరు కేరళాకు చెందినవారు ఉన్నారని తెలిపారు. అలాగే గాయపడిన 35 మంది స్విమ్స్‌కు తరలించి చికిత్స అందజేశారని తెలిపారు. ఓ మహిళ అస్వస్థతకు గురికావడంతో ఆవిడను తీసుకొచ్చే క్రమంలో ఒక గేటును తెరవబోయి.. మరోగేటును తెరవడంతో భక్తులు ఒకేసారి దూసుకురావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు క్షతగాత్రులు చెప్పారన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో డీఎస్పీ స్థాయి అధికారి అక్కడ లేరని అన్నారు. వైకుంఠ ద్వార టోకెన్ల కోసం తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లను ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ జరగలేదన్నారు. గత ప్రభుత్వ ఆనవాయితీలను ఎందుకు అనుసరించారని సీఎం చంద్రబాబు కూడా సీరియస్ అయ్యారని తెలిపారు. గాయపడిన వారిని సీఎం పరామర్శించారని.. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారన్నారు. అలాగే... మృతుల కుటంబాలకు రూ.25 లక్షల చెప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు. గాయాలైన వారు స్వామి దర్శనం చేసుకుని వెళతామని చెప్పడం సీఎంను కదిలించిందని.. అందుకే వారిని.. వారితో పాటు వచ్చిన వారందరికీ స్వామి దర్శన ఏర్పాట్లు చేయమని ఆదేశించారన్నారు. ఘటన పట్ల అందరూ చింతిస్తూ.. అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని.. సలహాలు ఇవ్వాలని కోరామన్నారు. అయితే ప్రతిపక్ష పార్టీ హోదా లేని మాజీ సీఎం జగన్ పరామర్శకు వచ్చినప్పుడు ఆసుపత్రిలో అహంకార దర్పాణ్ని ప్రదర్శించారని మండిపడ్డారు. నేతలు, కార్యకర్తలను వందల సంఖ్యలో వెంట పెట్టుకుని లోనికి వెళ్లారన్నారు. డాక్టర్లు వారిస్తున్నా వినలేదని.. ఐసీయూ నిబంధనలు ఏమిటో జగన్‌కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. సీఎం కంటే అధికంగా జగన్‌కు భద్రత ఏర్పాటు చేశారని... నేతలు, కార్యకర్తలు.. డాక్టర్లు, సిబ్బందిని నెట్టుకుంటూ వెళ్లారని... పేషెంట్లకు పెట్టిన సెలైన్లు, స్టాండ్లు తోసేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "జగన్ వచ్చిన

సమయంలో 18 మంది ఉన్నారు. జగన్‌కు దుష్టచతుష్టయం టీం ఉంది. ఆ నలుగురే టీటీడీని భ్రష్టుపట్టించారు. వారిలో ఒకరు 18 మందికి కవర్లు ఇచ్చి... ప్రభుత్వం, టీడీపీ, సీఎంపై విమర్శలు చేయమన్నారు.

# బస్సు టికెట్ ధరకే విమాన ప్రయాణం



**హైదరాబాద్** : సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ప్రైవేట్ ట్రావెల్స్‌లో సీట్లు దొరికినా భారీ రేట్లతో జేబులు గుల్లయ్యే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా రైళ్లు, బస్సుల్లో ప్రయాణానికి సుమారు 10నుంచి 14 గంటల సమయం పడుతుండడంతో కొందరు విమానాలవైపు దృష్టి సారిస్తున్నారు. డిమాండ్ అధికంగా ఉన్న 10,11,12 తేదీల్లో కాకుండా 13వ తేదీన వెళ్లే వారు 1-2 గంటల వ్యవధిలోనే తమ ఊళ్లకు ప్రయాణించేలా విమానయానాన్ని ఎంచుకుంటున్నారు. 13వ తేదీన హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లాలంటే విమానపు టికెట్లు రూ.5వేల నుంచి అందుబాటులో ఉన్నాయి. అయితే, ఒకరోజు ముందు (12వ తేదీన) ఏసీ స్లీపర్ బస్సుల్లో వెళ్లాలంటే రూ.6 వేల నుంచి 7వేల దాకా డబ్బు వెచ్చించాల్సిన పరిస్థితి ఉంటోంది. సీటును బట్టి రేట్లను నిర్ణయిస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు సంక్రాంతి డిమాండును సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా వైజాగ్ ఒక్కటే కాదు.. రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, బెంగళూరు వంటి ప్రాంతాలకు సైతం ఆయా వెబ్‌సైట్‌లలో ఫ్లైట్ టికెట్ల ధరలు తక్కువగా కనిపిస్తున్నాయి. పండగకు వెళ్లేవారు సరిగ్గా ప్లాన్ చేసుకుంటే ఏసీ స్లీపర్ బస్సుకు వెచ్చించే చార్జీలతోనే విమానంలో ప్రయాణం చేయవచ్చని ట్రావెలింగ్ నిపుణులు సూచిస్తున్నారు.

# పశుపోషకులకు ప్రయోజనకరం గోకులం షెడ్లు

**రామసముద్రం,జనవరి 10,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా టిడిపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో గోకులం షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ మినీ గోకులం షెడ్లు పశుపోషకులకు ఎంతో ప్రయోజనకరమని,గ్రామాలలో మినీ గోకులం షెడ్లు నిర్మాణాలపై పాడి రైతుల్లో కూడా ఆసక్తి పెరిగిందని తెలిపారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గం,వీరబల్లి మండలం, మట్లి గ్రామం నందు పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు, ముఖ్య నాయకులతో కలిసి గోకులం షెడ్లను శ్రీచమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గోకులం పథకం రైతులకు సహాయం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా పాడి పరిశ్రమను ప్రోత్సహించడం పాడి రైతులకు ఆర్థిక సహాయం అందించడం పశువుల ఆరోగ్య సంరక్షణ అధిక పాల ఉత్పత్తి లక్ష్యంగా,రైతులకు అవసరమైన సకల సహాయాలను అందించడం జరుగుతుందన్నారు.

అంతేకాకుండా పశువుల పెంపకం దారులకు ఆర్థికంగా మద్దతు లభించడంతోపాటు పశువుల ఆరోగ్యం ఉత్పత్తి సామర్థ్యం పెంపొందించడానికి సహకారం అందించబడుతుందని,మంచి వాతావరణంలో పశువులకు షర్టు కల్పించడంతోపాటు పెంపకం దారుల ఆదాయ ఉత్పత్తికి తోడ్పడుతుందని. అటు పశువుల పెంపకంపై ఆసక్తి ఉన్న యువతకు కూడా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఈపథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పశుపోషణ అభివృద్ధికి గట్టి బలం లభిస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, నాగరాజు నాయుడు,నాగభూషణం నాయుడు,నందకుమార్ నాయుడు రెడ్డప్పరెడ్డి,రామ్మోహన్ రెడ్డి,కనిత్ వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు దుర్గమ్మ, ఆంజనేయులు,ఉప సర్పంచ్ భాస్కర్ రాజు,టి రాజా నాయుడు, రాంప్రసాద్ నాయుడు,జెడ్పీ హైస్కూల్ చైర్మన్ నగేష్, పోరుమామిళ్ల చలపతి పెద్ద ఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ ఉత్తర ద్వార దర్శనం

## పలు ఆలయాలలో భక్తుల సందడి



**నల్లగొండ ,జనవరి 10, మన సాక్షి:**



ముక్కోటి ఏకాదశి సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని రామగిరి రామాలయంతో పాటు వెంకటేశ్వర కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆనంద్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయం సిద్ధార్థ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పలు దేవాలయాలలో శుక్రవారం భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీమన్నారాయణ దర్శనం కలిగించారు. ఉత్తర ద్వార దర్శనం కోసం వివిధ ఆలయాలలో భక్తులువేకువ జాము నుండి బారుల తీరారు. వివిధ ఆలయ కమిటీలు కూడా ప్రత్యేక ఆసనంపై శ్రీమన్నారాయణ ని అందంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. అంతకు ముందు వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ శ్రీమన్నారాయణ నికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనగా వివిధ ఆలయాల్లో జరిగిన కార్యక్రమాలలో ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జెఎంజె హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు



**శాలిగౌరారం,జనవరి 10,మన సాక్షి:**

శాలిగౌరారం మార్కెట్ లోని జెఎంజె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అన్ని రంగుల తో అందంగా ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ పంతంగి జానయ్య ప్రిన్సిపాల్ వెంగళి జానయ్యలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజుల రమేష్, కొయ్యడ శివశంకర్,యాదయ్య, ఖాజా మోహినూద్దీన్,సువర్ణ డెంకల వెంకటమ్మ,సత్యవతి, నాగలక్ష్మి, ఉమారాణి, మౌనిక పావని, మమత లు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**రామసముద్రం,జనవరి 10,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలో వెలిసిన శ్రీకృష్ణ దేవరాయులు కాలం నాటి అతిపురాతనం శ్రీ లక్ష్మిజనార్ధన స్వామి ఆలయం నందు కనులు పండువగా ముక్కోటి ఏకాదశి పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. సూర్యోదయం పుట్టక మునుపే శ్రీదేవి బూదేవి సతీ సమేతంగా శ్రీలక్ష్మిజనార్ధన స్వామిని ఆలయ శుద్ధి చేసి ఆలయ ప్రధాన అర్చకులు సుప్రభాతం సేవతో మేలుకొలిపి వేద మంత్రాలతో అభిషేకాలు నిర్వహించి బెంగళూరు నుండి స్వామివారికి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి ఉంజల్ సేవ తోమాల సేవ నిర్వహించి ఆలయ చుట్టూ ప్రదక్షణ చేసి ఉదయం 5 గంటలకు స్వామివారిని ఉత్తర ద్వారంలో స్వామివారిని కొలువు తీర్చారు. గౌని వారి కుటింబీకులు స్వామివారి కళ్యానోత్సవం అత్యంత వైభవం గా ఆలయ ప్రధాన అర్చకులు పార్థ సారధి బటర్, కులశేఖర్ బటర్, తిన్నిలి స్వామి, అనిల్ స్వామి, శ్రీనివాసులు ఘనంగా నిర్వహించారు. కళ్యానోత్సవంలో గౌని వారి వంశీయులు, రాజకీయ నాయుకులు, అధికారులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైడ్లు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారిని భక్తులకు దర్శనబాగ్యం కల్పించి ప్రసాదాలు అందజేశారు. ఆలాగే మేజర్ పంచాయతీ చెంబకూరు, మినికి గ్రామాల్లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

# మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా వడ్లకొండ పద్మ

**సూర్యాపేట,జనవరి 10,మన సాక్షి:**



తెలంగాణ కాంగ్రెస్ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఒకటవ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన సమావేశంలో తెలంగాణ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు చేతుల మీదుగా తీసుకున్న అనంతరం హైదరాబాదులోని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి,రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డికి ,పోతు భాస్కర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆడపిల్లకు చేయూత



**సూర్యాపేట,జనవరి 10,మన సాక్షి:**

సూర్యాపేట పట్టణానికి చెందిన సాలంగి శిరీష ప్రసాద్ దంపతులకు జన్మించిన ఆడపిల్లకు నగదు పారితోషకాన్ని అప్పటి అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు అందించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటరనేషనల్ డిస్టిక్ ఇంచార్జి కలకోట లక్ష్మయ్య మాట్లాడుతూ వాసవి వనిత క్లబ్ వారు గతములో నిర్వహించిన సామూహిక సీమంతాలలో ప్రకటించిన విధంగా నేడు స్థానిక రూప టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ యందు నగదు పారితోషకాన్ని అందించినట్లు తెలిపారు. 2023 నుండి నేటి వరకు సుమారు 30 మంది ఆడపిల్లల తల్లిదండ్రులకు పారితోషకాన్ని అందించినట్టు తెలిపారు. సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాసరావు, రుద్రంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా కుంభం కరుణాకర్

**అర్వపల్లి,జనవరి 10,మన సాక్షి:**



భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. నాగారం మండల అధ్యక్షుడిగా కుంభం కరుణాకర్ ముదిరాజ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరుణాకర్ ముదిరాజ్ ది నాగారం సొంత గ్రామం, బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో పార్టీ బలపడుతుందని నియమించినట్లు, తెలిసింది. ఈ సందర్భంగా కుంభం కరుణాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. భారతదేశ%శీ% ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామిగా గుర్తింపు పొందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని, తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, సంకినేని వెంకటేశ్వరరావు, బొబ్బ భాగ్యరెడ్డి, కన్వీనర్ కాపు రవి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**నియోజకవర్గంపై పట్టు సాధించేందుకు బిజెపి ప్రయత్నం**

తుంగతుర్తి నియోజకవర్గం పై పట్టు సాధించేందుకు బిజెపి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది, ఇక్కడ టిఆర్ఎస్ పార్టీ వలసవాదిని తీసుకొచ్చి ఎమ్మెల్యేగా చేసిందని స్థానిక అభ్యర్థికి సీటు ఇవ్వాలని బిజెపి పార్టీ మొదటి నుండి వాదిస్తుంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం జనరల్ గా మారుతుందని అప్పుడు బిజెపి ఒంటరిగా పోటీ చేసి గెలిచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. , తిరుమలగిరి టౌన్, మేకల శ్రీనివాస్ రెడ్డిని, రూరల్ వేల్పుల బంగారు రాజు, తుంగతుర్తి నారాయణదాసు నాగరాజు, ముద్దిరాల వడ్డాల కిరణ్, నూతనకల్, బోళ్ల కొమురయ్య, శాలిగౌరారం, తోట వినోద్, అడ్డగూడూర్, నడుబోతుల సైదులు, లను నియమించారు. బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తూ నియామకాలు జరిగాయి.

# లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు



**అర్వపల్లి,జనవరి 10,మన సాక్షి:**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం జాజిరెడ్డిగూడెం గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహస్వామి తమ ఇంటి ఇలవేల్పుగా ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రెండోసారి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు నరసింహ స్వామికి ప్రత్యేక ప్రార్థనలు చేసినట్టు తెలిపారు, రాష్ట్రంలోని ప్రజలందరూ, మహిళలు, పిల్లలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కిషన్ రావు, గుడిపల్లి సోమిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, నర్సింగ వెంకటేశ్వర్ గౌడ్, బింగీ కృష్ణమూర్తి, కొప్పుల సత్తిరెడ్డి, కుంభ %శీ% సత్తయ్య, నిమ్మల నిరంజన్ గౌడ్, తాటికొండ సతీష్, శిగ రవి, పాల్గొన్నారు. అర్చకులు అర్వపల్లి, రాంబాబు, పవన్ కుమార్, యోగానంద దీక్షితులు పూజలు నిర్వహించారు.

# తడ్కల్ కార్యదర్శిగా శ్రీనివాస్ రావు



**కంగ్టి, జనవరి 10, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ కార్యదర్శిగా శ్రీనివాస్ రావు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఎంపిఓ సుభాష్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం దామరగిద్ద ( పీఎం) కార్యదర్శిగా కొనసాగుతున్న శ్రీనివాస్ కు తడ్కల్ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేసిన కార్యదర్శి అనిల్ కుమార్ నారాయణఖేడ్ మండలం జూకల్ గ్రామపంచాయతీ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన వంతు సేవలు అందిస్తానని తెలిపారు.

# పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**అర్వపల్లి,జనవరి 10,మన సాక్షి:**



గ్రామాలలో సంక్రాంతి పండుగను ఏ విధంగా జరుపుకుంటారు, పండుగ విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలు పిల్లలకు తెలియజేసేందుకు పాఠశాలలలోనే సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. జాజిరెడ్డిగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగ విశిష్టతను పిల్లలకు తెలియజేస్తూ వారి చేత వివిధ పాత్రలను చేయించారు. రంగవల్లులు, హరిదాసులు, గంగిరెద్దులు గొబ్బెమ్మలు, పండుగను ఏ విధంగా నిర్వహిస్తారు, పండుగ రోజు ఇంటి ముందుకు ఎవరెవరు వస్తారు, వారి పాత్రలను, విద్యార్థుల కండ్లకు కట్టినట్లు వారితోనే ధరించారు. పిల్లలు సంక్రాంతి పండుగ మూడు రోజుల ముందే వచ్చిందని సంతోషంగా సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని తిమ్మాపురం, అర్వపల్లి, పాఠశాలల్లో కూడా సంక్రాంతి సంబరాలు సందర్భంగా ముగ్గుల పోటీలు వివిధ రకమైన రంగవల్లులు విద్యార్థులు సంతోషంగా నిర్వహించారు.

# వికాస్ ఫార్మసి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సూర్యాపేట రూరల్,జనవరి 10, మన సాక్షి:**



సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాయని గూడెం వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసుటికల్ సైన్సెస్ మొదటి సంవత్సరం బీఫార్మసీ, ఫార్మ్ డి విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గత 20 ఏండ్లుగా వికాస్ ఫార్మసీ కళాశాల ఎంతో మంది విద్యార్థులను విదేశాలకు పంపించిందని రాష్ట్ర ఫార్మసీ కళాశాల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే రామదాసు అన్నారు. గతవారం 2004-2008 పూర్వ విద్యార్థుల బ్యాచ్ వికాస్ కళాశాలకు వచ్చి తాము సాధించిన విజయాలను గురించి జీవితంలో స్థిరపడిన విశేషాల గురించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఆడెపు రమేష్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిషోర్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ నీలమ్మ, డాక్టర్ స్వరూప రాణి, పరిపాలన అధికారి డి వినయ్ కుమార్, నటేష్, నవీన్ కుమార్, మహేష్, భవాని, శైలజ, సుజాత, శ్రీలత, ఫర్వీన్, శృతి, లత, లిదియా, ప్రియతమ్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ దృష్ట్యా వాహనాల రద్దీ ఉంటుంది

**జాతీయ రహదారి 65పై వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి**

**రహదారి వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**సూర్యాపేట,జనవరి 10,మన సాక్షి:**

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదికవేగంతో వాహనాలు నడవద్దని, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దు అని సూచించారు. దూర ప్రయాణం వల్ల అలసిపోవడం, నిద్ర మత్తు కారణంగా ప్రమాదాలకు జరిగే అవకాశం ఉన్నదని, తగు జాగ్రత్తలు పాటించాలని, వాహనాలు కండిషన్ లో ఉండాలన్నారు. చలి ప్రభావం, పొగమంచు ఉంటున్నదని ,రాత్రి సమయంలో ప్రయాణంలో డ్రైవర్ అప్రమత్తత అవసరంగా ఉండాలని కోరారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను లేదా డయల్ 100 కు పొన్ చేసి సహాయం పొందాలని సూచించారు. రోడ్డు ప్రక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్ద ని విజ్ఞప్తి చేశారు. బారి వాహనాలు ఒక క్రమంలో వెళ్ళాలనీ, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు అన్నారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి 65 పై విస్తరణ పనులు, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయి కాబట్టి అవసరమైన చోట పోలీసు డైవర్షన్స్ ఏర్పాటు చేసి గమనిక బోర్డులు పెట్టడం జరిగినదనీ, వాటిని పాటిస్తూ వాహందారులు నెమ్మదిగా వెళ్లాలి అన్నారు.

ముఖ్యంగా జాతీయ రహదారి వెంట గల సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, తప్పుడు మార్గంలో వాహనాలు, పశువులను తీసుకువెళ్లడం ప్రమాదం అని గమనించాలి అన్నారు.

పోలీసు సిబ్బంది రోడ్లపై 24 గంటలు గస్తీ నిర్వహిస్తారనీ, సిఐల పర్యవేక్షణలో జాతీయ రహదారి 65 పై పెట్రోలింగ్ నిర్వహిస్తారనీ, బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రహదారి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారనీ చెప్పారు.సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి తప్పుడు మార్గంలో వాహనాలు నడిపినా, రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు అపినా కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నిత్యం వాహనాలు తనిఖీ లు చేస్తూ మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ నిరోధించాలి అని సిబ్బందికి సూచించారు.

**సంక్రాంతికి ఊరెళ్తున్నారా..భద్రత చర్యలు పాటించాలి**

సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున పండుగలకు సొంత ఊళ్లకు, దూర ప్రాంతాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలని చెప్పారు.దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని . కెమెరాలు మొబైల్ ఫోన్ కు అనుసందానం చేసుకోవాలని సూచించారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి చెప్పాలని, విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదని విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదన్నారు.ఇంట్లో బంగారం, నగదు, విలువైన వసతులు ఉంటే లాకర్ లో పెట్టుకోవాలి.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలని కోరారు. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా సూర్యాపేట జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686026 కు సమాచారం ఇవ్వాలనీ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు.

# ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి

## కలెక్టరేట్ ముందు ధర్నా




**సూర్యాపేట,జనవరి 10,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హెచ్ పి సీఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల యొక్క వేతనాలను తక్షణమే పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల ఏఐటీయూసీ అనుబంధం ఐదవ రోజు సమ్మె లో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏ ఓ కు మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యం పైన ఉందన్నారు. ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు వారి కడుపు మంట ట్రాన్స్పోర్ట్ యజమానికి అర్థం కావడం లేదని వారి ఓపిక నశిస్తే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహించారని ఆయన హెచ్చరించారు. రాత్రి, పగలనక ఊడిగం చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని, శాంతియుతంగా సమ్మె చేసే హక్కు లేదని నిరసన తెలపడానికి వీలులేదని దౌర్జన్యానికి పాల్పడుతున్న యాజమాన్యం చర్యలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని అన్నారు. జీతభత్యాలను పెంచి ఇతర సమస్యలను పరిష్కరించకుంటే మిలిటెంట్ పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, హెచ్పీసీఎల్ ట్యాంక్ డ్రైవర్ల అధ్యక్షులు ఎస్కే బాబా కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఆల్ టాంకర్స్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# దెగుల్ వాడి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**కంగ్టి, జనవరి 10, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి ఎంపీయుపిఎస్ పాఠశాలలో పీఆర్టియు కంగ్టి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు శాఖ కంగ్టి మండల అధ్యక్షులు సంగ్ శెట్టి, గౌరవ అధ్యక్షులు అంబాజీ ,జిల్లా కార్యదర్శి శంశోద్దీన్ ,ధీరజ్ కుమార్ ,మండల కార్యవర్గ సభ్యులు పాల్ సుందర్ రాజ్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యశ్వంత్ , కంగ్టి జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు పవన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేఖా రాణి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ పారమ్మ , ఉపాధ్యాయులు లక్ష్మయ్య , దానయ్య , అనిత, అంగన్ వాడి ఉపాధ్యాయులు రమాదేవి,ఇందుమతి,గ్రామ డీలర్ శంకర్, ఈరన్న పాల్గొన్నారు.

# యాపలబాయితండాకి నూతనంగా బస్సు ప్రారంభం

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో చందంపేట మండలం యాపలబాయితండా గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్సును శుక్రవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతమైన యాపలబాయి తండాకు అడిగిన వెంటనే బస్సు ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి, అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. మహాలక్ష్మి స్కీం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. మెరుగైన సేవలు అందించాలని కోరారు. డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ మాట్లాడుతూ.. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులోనే సురక్షిత ప్రయాణం ఉంటుందని, దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ మేనేజర్ సైదులు మాట్లాడుతూ.. యాపలబాయి తండాకు ఉదయం 9 గంటలకు, మరియు సాయంత్రం 6 గంటలకు దేవరకొండ నుంచి చిత్రియాల, రేకులగడ్డ, తదితర గ్రామాల మీదుగా నడుస్తుందని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం



**కనగల్,జనవరి 10,మన సాక్షి:**

భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ నూతన పాలకమండలి ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. దర్వేశిపురం – పర్వతగిరి గ్రామాలకు చెందిన 11 మంది ధర్మకర్తలతోపాటు చైర్మన్ అమ్మవారి సన్నిధిలో ప్రమాణం చేశారు. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ దర్వేశిపురం పరిధి మంచినీళ్ల బావికి చెందిన చీదేటి వెంకట్ రెడ్డి ఆలయ చైర్మన్ గా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. దర్వేశిపురంకు చెందిన ధర్మకర్తలుగా రాయల వెంకటయ్య, జినుకుంట్ల నవీన్, కంచరకుంట్ల శంకర్ రెడ్డి, చనగోని నగేష్, నాగోజు రమేష్ చారి, నరాల బాబు, పర్వతగిరికి చెందిన నకిరెకంటి రాజు, కొప్పుల నరేష్, కోట్ల దుర్గమ్మ, నెలగొందరాశి అంజయ్య, బొమ్మ సైదులు ప్రమాణం చేశారు. ఆలయ ఎక్స్ అఫీషియో మెంబర్ గా నాగోజు మల్లాచారి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ బిక్షం యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ దేవి రెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆలయ ఈవో జల్లేపల్లి జయరామయ్య, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుమతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలగొందరాసి ముత్తయ్య, నరసింహా, ఆలయం సిబ్బంది జినుకుంట్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర ఓబన్న జయంతిని విజవంతం చేయాలి



**రామసముద్రం,జనవరి 10,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో శనివారం రోజున నిర్వహించే వడ్డెర ఓబన్న జయంతిని దిగ్విజయం చేయాలని మండల వడ్డెర సంఘం అధ్యక్షులు రెడ్డెప్ప, జిల్లా వడ్డెర కార్యదర్శి ఆర్ రాంపల్లె వాలేప్ప తెలియజేసారు. అధ్యక్షులు,కార్యదర్శి మాట్లాడుతూ శనివారం మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ కూడలి నందు వడ్డెర ఓబన్న జయంతి నిర్వహిస్తామని కావున ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వడ్డెర కుల బంధువులు, ప్రజలు, స్నేహితులు, ప్రతి ఒక్కరు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**శాలిగౌరారం,జనవరి 10,మన సాక్షి:**



శాలిగౌరారం లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వెళ్లి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయంలోని ఉత్సవ విగ్రహాలను శాలిగౌరారం లోని పుర వీధుల్లో ఊరేగించారు.భక్తులు ఇంటింటా హారతులు ఇచ్చారు.శాలిగౌరారం గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ గురిజాల వెంకటేశ్వర్లు–రమాదేవి దంపతులు లక్ష రూపాయల వ్యయం తో పల్లకిని చేయించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు శేషం రత్నమాచార్యులు, శేషం జగన్ మోహనా చార్యులు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా యాత్ కాంగ్రెస్ ఉపాదక్షులు వడ్లకొండ పరమేష్ గౌడ్ దంపతులు, మాజీ ఎంపీటీసి దంపతులు జోగు సైదమ్మ–శ్రీనివాస్, శ్రీమన్నా నారాయణ స్వామి మాలదరులు, భక్తులు పాల్గొన్నారు.

# అంబరాన్నింటిన సంక్రాంతి సంబరాలు



**పీఏపల్లి,జనవరి 10,మన సాక్షి:**

గ్రామాలలో సంక్రాంతి పండుగను ఏ విధంగా జరుపుకుంటారు, పండుగ విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలు పిల్లలకు తెలియజేసేందుకు పాఠశాలల లోనే సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు ప్రధానో ఉపాధ్యాయురాలు టి విజయలక్ష్మి తెలిపారు.పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగ విశిష్టతను పిల్లలకు తెలియజేస్తూ వారి చేత వివిధ పాత్రలను చేయించారు. రంగవల్లులు, హరిదాసులు, గంగిరెద్దులు గొబ్బెమ్మలు, పండుగను ఏ విధంగా నిర్వహిస్తారు, పండుగ రోజు ఇంటి ముందుకు ఎవరెవరు వస్తారు, వారి పాత్రలను, విద్యార్థుల కండ్లకు కట్టినట్లు వారితోనే ధరించారు.పిల్లలు సంక్రాంతి పండుగ మూడు రోజుల ముందే వచ్చిందని సంతోషంగా సంబరాలు నిర్వహించారు అదేవిధంగా పాఠశాలల్లో కూడా సంక్రాంతి సంబరాలు సందర్భంగా ముగ్గుల పోటీలు వివిధ రకమైన రంగవల్లులు విద్యార్థులు సంతోషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సిహెచ్ పద్మ అంగన్వాడి ఉపాధ్యాయులు ఎం రాధా నవీన్ శివ మొగులయ్య వెంకటయ్య మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



**నాచారం, జనవరి10,మన సాక్షి:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా నాచారం హెచ్ఎంటి నగర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాటు చేసారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు తెల్లవారు జామునుండే బారులు తీరారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ దంపతుల తోపాటు మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ఉత్తర ద్వారం గుండా వెళ్ళి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# స్వామి వారి దయ అందరిపై ఉండాలి

## గోల్కొండ జగదాంబికా ఆలయ ప్రొఫెషనల్ వర్కర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ చారి

**రాజేంద్రనగర్, జనవరి 10 మనసాక్షి :**



కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు, దయ అందరిపై ఉండాలని జగనాంబిక అమ్మవారి ఆలయ ప్రొఫెషనల్ వర్కర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ చారి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని లంగర్ హౌస్ లో ఉన్న ప్రఖ్యాత త్రివేణి సంగమ రామాలయంలో వెంకటేశ్వర స్వామిని ప్రముఖ న్యాయవాది వాణిశ్రీ తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి మాట్లాడుతూ.. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. స్వామివారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అందరికీ సకల సంపదలు కలగాలని కోరినట్లు పేర్కొన్నారు.

# కోటి రూపాయల నిధులతో 22వ డివిజన్ అభివృద్ధికి శ్రీకారం

**మేడిపల్లి, జనవరి10 (మన సాక్షి):-**



పీర్జాదిగూడ కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశం మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఇందులో 32 అంశాలపై చర్చించి,35 కోట్ల రూపాయల అభివృద్ధి పఅణులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.ఇందులో భాగంగా 22వ డివిజన్ కార్పొరేటర్ నవీన్ రెడ్డి అభ్యర్థన మేరకు డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు సుమారు కోటి రూపాయల నిధులకు పాలక మండలి ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ నవీన్ రెడ్డి, మేయర్ అమర్ సింగ్ కి,పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంస్కృతి సంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

## దేవాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి: టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట,జనవరి 10,మన సాక్షి:**



తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం తో పాటు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఆయన మాట్లాడారు.

సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భగవంతుడి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆనందోత్సవాల మధ్య పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా ప్రత్యేక దృష్టి సారించిందని పర్యాటక రంగంలో రాష్ట్రం అగ్రగామి గా ఉంటుందని తెలిపారు. అనంతరం సతీమణి పటేల్ లావణ్యతో కలిసి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉండ్రు గొండ లక్ష్మీ నరసింహా స్వామి గిరిదుర్గం అధ్యక్షులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ షఫీ ఉల్లా, ఎల్ల గంగా భవాని వీరమల్లు యాదవ్, వల్దాస్ దేవేందర్, భైరబోయిన శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, ఊర గాయత్రి, వెలుగు వెంకన్న,దేవాలయాల అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, నల్లని చక్రవర్తుల మురళీధర్ ఆచార్యులు, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,ఆండాలు గోష్టి వికాస్ తరంగిణి సభ్యులు పాల్గొన్నారు.

**వేదాంత భజన మందిరంలో**

జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత బజన మందిరంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు...

**రామలింగేశ్వర స్వామి దేవాలయంలో**

జిల్లా కేంద్రంలోని విద్యానగర్లో గల త్రిశక్తి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు రెంటాల సతీష్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ:12 వేలు ఇవ్వాలని ధర్నా



**సూర్యాపేట,జనవరి 10,మన సాక్షి:**

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఎం సిపిఐ యు) రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, పిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని ప్రకటించిన ఏడాదికి 12,000 హార్దిక సహాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పోందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలోస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికికూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వారికి వెంటనే రేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, నల్ల మేకల అంజయ్య, జంపాల స్వరాజ్యం, నాయకులు కేశగాని భద్రయ్య, వెలుగు మధు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికతో చదువుకోవాలి



**పీఏపల్లి,జనవరి 10,మన సాక్షి:**

ఉమ్మడి పీఏపల్లి గుడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కేజీ జి వి పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని చెక్ చేసి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు జరగబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళికని ఏర్పాటు చేసుకోవాలని మనోధైర్యాన్ని పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని పరీక్షలకు ఎలాంటి భయాందోళనకి గురి కాకుండా ఉండాలని తెలియజేసి ధర్మ స్టూడెంట్స్ యూనియన్ ని పరిచయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మ స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి సుభాష్ నల్గొండ జిల్లా కన్వీనర్ సురేష్ మహరాజ్ దిలీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**



దేవరకొండ నగరంలో ముస్లిం మైనారిటీ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన ముస్లిం మైనారిటీలు మత పెద్దలతో జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ...దేవరకొండ లో ప్రధానంగా ఈద్గా, ఖబ్రస్తాన్ ఉర్దూ మీడియం, మదర్సలో ఉన్న పలు పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కొత్త షాది ఖానా, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామన్నారు. అదేవిధంగా ఉర్దూ ఇంటర్ కళాశాల మరియు ముస్లింల మృతదేహాలకు తీసుకెళ్లే (అంతిమ వాహనం) వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ముస్లిం మైనారిటీల సంక్షేమానికి ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఎమ్ ఏ సిరాజ్ ఖాన్, మహ్మద్ ఆబిద్ అలీ, ఖాజా ఖైరత్ (సలీమ్), మహ్మద్ ఇలియాస్ పటేల్, మహ్మద్ ఖదీర్ (సాలర్), డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్, మహ్మద్ షబ్బీర్, మహ్మద్ సలీమ్, ఖాజా మైనోద్దీన్, ఎస్ కె బురాన్, మహ్మద్ ముజీబ్, మహ్మద్ ఫయాజ్,సయ్యద్ మొయిన్ పాషా , మహ్మద్ అతీఖ్,మొహమ్మద్ ఇక్రం, మహ్మద్ షఫీ, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ ఫైజాన్. మహ్మద్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశం

**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**




తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే ఎం యు) దేవరకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో కిన్నెర బారీములు అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురు నరసింహ పాల్గొని మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను ఇవ్వాలని ఏ విధమైన కోరీలు లేకుండా ఉపాధి హామీజాబ్ కార్డు ఉన్నవారికి సంవత్సరానికి 12,000 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశారు.ప్రభుత్వం పాసుబుక్కులో ఒక గుంట రెండు గుంటల పేరుతో కాకుండా జాబ్ కార్డు ఆధారంగా అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం రేషన్ కార్డులు వృద్ధాప్య , వితంతు ,ఒంటరి మహిళ లకు .వికలాంగులకు పెన్షన్ ఇవ్వాలి, నెలకు మహిళలకు 2500 రూపాయలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు మొగిలి వెంగళయ్య ఎలిమినేట్ హుస్సేను మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 200రోజులు పని దినాలు కల్పించి రోజువారి వేతనం 600 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని అర్హులైన వారందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, రజక సంఘం దేవరకొండ డివిజన్ కార్యదర్శి పగిళ్ల బుచ్చయ్య, గిరిజన సమైక్య దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు దేవిల్లాల్,ప్రజా సంఘాల నాయకులు ఆర్ శంకర్ నాయక్, లాలయ్య దాసరి రాములు వాకూడవత్ బాబు వలమల్ల బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిషి గ్రేట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**అడవిదేవులపల్లి,జనవరి 10,మన సాక్షి:**

మండల కేంద్రంలోని రిషి గ్రేట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సంబరాల్లో మండల విద్యాధికారి వరలక్ష్మి పాల్గొని విద్యార్థులకు పండగల యొక్క సంక్రాంతి యొక్క ఆవశ్యకత గురించి,తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీనివాస చారి మాట్లాడుతూ పండగలు పిల్లలకు ఆనందాన్ని కలిగించటమే కాకుండా ముందస్తు తరాలకు పండగల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంక్రాంతి సంబంధించిన వేషధారణలు వేసి అందర్నీ మెప్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శంకర్,అన్వర్, వెంకన్న, శివ,వీణ, కళ్యాణి, శ్రావణి,కోటేశ్వరి,రమణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# చదువు, సంస్కారమే శ్రీరామ రక్ష



**చర్ల, జనవరి 10 మన సాక్షి :**

చదువు సంస్కారమే విద్యార్థులకు శ్రీరామరక్ష అని గుంటూరు తులసీ సీడ్స్ జనరల్ మేనేజర్ జవ్వాది కోదండ రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన తల్లిదండ్రులు జవ్వాది నారాయణమూర్తి – జయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు పాదరక్షలు, 50 కేజీల బియ్యం తో పాటు భోజనం ఏర్పాట్లు, మిఠాయిలు, పండ్లను అందచేసారు. ఈ సందర్భంగా కోదండ రాంబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ చదువుతోనే ఉన్నత స్థితికి చేరుకోవచ్చని అన్నారు. విద్యతోనే విజ్ఞానం అందుతుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదివి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తమను ఎంతో ఆకట్టుకున్నదని అన్నారు. కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ, వనవాసీ మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, జవ్వాది కుటుంబ సభ్యులు జవ్వాది రవిచంద్రకుమార్, జవ్వాది మురళీకృష్ణ, జవ్వాది శ్రీనివాసరావు, జవ్వాది కుబేర శ్రీకాంత్, జవ్వాది ప్రశాంత్, కోరి గణేష్, జవ్వాది పూర్ణిమ, జవ్వాది త్రైతీక్య, పగడాల గీతాంజలి, జవ్వాది స్నేహ శ్రీ, నిలయ కమిటీ సభ్యులు తాటి పాపారావు, గొంది శోభన్‌బాబు, గోగికార్ రాంలక్ష్మణ్, పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి, గొంది ప్రసన్నకుమారి, పాల్గొన్నారు.

# సాగర్ ఐ.పి.ఎస్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**నాగార్జునసాగర్,జనవరి,10, మన సాక్షి :**



నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలు, రంగవల్లులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులు వేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భముగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యాన్సేస్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పటికి మరువరాదని, భారతదేసదం అన్ని దేశాల సంప్రదాయాలకు మూలమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్.హృదయ రాజు,పాఠశాల ఉపాధ్యాయులు ఉపేంద్ర, వరలక్ష్మి, సుజాత, రాధ, అరుణ,ఝాన్సీ, ఇందిర,అనూష, ఉష,రుతు,హసీనా,రాజరాని విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వారం ద్వారా దైవదర్శనం

**చింతపల్లి,జనవరి 10,మన సాక్షి:**



వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని వేలాదిమంది భక్తులు శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని ( మాల్ ) వెంకటేశ్వర్ నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై వైకుంఠ ద్వారం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అదేవిధంగా వింజమూరు గ్రామ సమీపంలో గల శ్రీ హరి హర క్షేత్రంలో వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పలు దేవాలయాల్లో భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా గొడకొండ్ల గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి , దేవాలయం, చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక షిరిడి సాయిబాబా దేవాలయం, ఉదయం నుండి సాయంకాలం వరకు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి స్వామిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై ఊరే. వెంకటయ్య భక్తులకు భక్తులకు లడ్డు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అందజేశారు. అదేవిధంగా ఊరే వెంకటయ్య భార్య జ్ఞాపకార్థకంగా దేవస్థానానికి రెండు షట్టర్లను కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ ఊరే లక్ష్మణ్, వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ ఆంగిరేకుల గోపాల్, చింతపల్లి శిరిడి సాయిబాబా దేవాలయం గుడి చైర్మన్ మంచి కంటే ధనంజయ, కమిటీ సభ్యులు, కొమిరిశెట్టి వెంకటయ్య, ఉరే కృష్ణయ్య, తడకమల శ్రీనివాస్, కుంభం పుల్లారెడ్డి , మాజీ ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్ మద్దెల కృష్ణ గౌడ్, ఆంజనేయులు, మాస భాస్కర్, రామి నగేష్, బాదేపల్లి నిరంజన్ గౌడ్, పుప్పాల వెంకటేశ్వర్లు, పోలా అశోక్, ఈ రెడ్డి మల్లేష్, పోలే నరేష్, మురళి, హరి ప్రసాద్,ఊరేశ్రీహరి ఊరే బాలరాజు, ఊరేవెంకటయ్య, ఎస్ లక్ష్మణ్ సాగర్, వేద పండితులు పాండియన్ దైవదర్శనంలో పాల్గొన్నారు.

# స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్‌ను విడుదల చేయాలి

**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**



దేవరకొండ పట్టణంలో శుక్రవారం యు ఎస్ ఎఫ్ ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మహ్మద్ సౌభాన్ హాజరై మాట్లాడుతూ... ప్రభుత్వం స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. అలాగే అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని కానీ గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు పై చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి ఏర్పడిందని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాల ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయట్లే అని ప్రశ్నించారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పండు, నితిన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణ పరిధిలోని గరుడాద్రి నగర్ సంతోషి మాత రోడ్డు ప్రక్కన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సందర్శించి,స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు, దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు, ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం, ఆలయంతోపాటు ప్రాంతీయ అభివృద్ధి కార్యకలాపాలను ముందుకు తీసుకువెళ్లాలని తన సంకల్పాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ %ఉ% దేవాలయ ఛైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరంథాస్ కృష్ణయ్య,ఉపాధ్యక్షులు దొడ్డి వేంకటేశ్వర్లు,మాజి ఎంపీపీ గోవింద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పానగంటి మల్లయ్య, ఇమ్మడి భద్రయ్య, కర్నాటి పురుషోత్తం, దొడ్డి సుధాకర్,నక్క వెంకటేష్,శ్రవణ్ కుమార్,యువ నాయకులు సుభాష్ నాయక్,పట్టణ వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి



**నల్గొండ, జనవరి 10,మన సాక్షి:**

రాష్ట్రంలో అతిపెద్ద రెండవ జాతరైన దురాజ్ పల్లి గొల్లగట్టు జాతర (పెద్దగట్టు) రాష్ట్ర పండుగగా గుర్తించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎల్. గోవర్ధన్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవన్ లో సంఘం క్యాలెండర్ ను జిల్లా యాదవ సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదర్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలలో నామినేట్ పదవులలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.గొర్రెల కాపరులకు సహకార సంఘాల సభ్యులకు ప్రమాద బీమా స్కీమును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం హయంలో గొర్రె కారులకు కేటాయించిన స్కీమును కొనసాగించాలని, యూనియన్ ఎన్నికలను నిర్వహించాలని కోరారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంస్థాగత పదవులో యాదవులకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు ఎస్ సుధాకర్ యాదవ్, పిల్లి రామరాజు యాదవ్,ఎల్ వి యాదవ్, జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల యాదవ్,నాయకులు జె. చందుయాదవ్, అల్లి. వేణుయాదవ్,అల్లి సుభాష్ యాదవ్, కాశి రాములు యాదవ్, పంకజ్ యాదవ్,లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ యాదవ్,పర్వతాలు యాదవ్,బెల్లి నాగరాజు యాదవ్, పద్మ,ఎడ్ల శ్రీనివాస్, జి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా పైప్ లైన్ మరమ్మతు పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి ( జనవరి 10 )మన సాక్షి**

మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో మంజీరా పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులను వాటర్ వర్క్స్ డిజిఎం వెంకటేశ్వర్లుతో కలసి కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మయూరి నగర్ కాలనీలో మంజీరా పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించి సమస్యను పరిష్కరించడం జరిగినదని, మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంచి నీటి సరఫరాకు ఆటంకం కలగకూడదని అధికారులకు సూచించారు, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సునీత, రమేష్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గోకులం షెడ్ ప్రారంభోత్సవం: ఎంపీడీవో భాను ప్రసాద్

**రామసముద్రం, జనవరి 10,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలంలో నేడు ఉదయం 11:30 నిమిషాలకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష నారిగానిపల్లె గ్రామపంచాయతీలో గోకులం (క్యాటిల్ షెడ్) ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్నారని ఎంపీడీవో భాను ప్రసాద్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.కావున సంబంధిత మండల స్థాయి అధికారులు, ఆ గ్రామపంచాయతీకి/సచివాలయం సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరడమైనది. అలాగే సంబంధిత పంచాయతీ కార్యదర్శి వారు ఆ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ మరియు వార్డ్ మెంబర్లు ఇతర ప్రజాప్రతినిధులు, మండలములోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జనవరి 10, మనసాక్షి :-**

కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 11,01,276 ఆర్థిక సహాయాన్ని చెక్కులను లబ్ధిదారులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు అందచేశారు.అనంతరం గాంధీ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్దన్న లాగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, నరేష్ నాయక్, సంతోష్ ముదిరాజ్ ,శివ ముదిరాజ్, వెంకటేష్, భీమ్ రాజ్ , అవినాష్, చందు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**

దేవరకొండ పట్టణంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ తెలంగాణ నినాదంతో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య వక్త తటిశెట్టి సుదర్శన్ హాజరై మాట్లాడుతూ స్వామి వివేకానంద ఈ దేశ యువతకి ఆదర్శమని ఏబీవీపీ గత 75 సంవత్సరాలుగా స్వామి వివేకానంద చూపిన బాటలో నడుస్తుందని అన్నారు. ప్రపంచ దేశాలు భారత దేశ సంస్కృతిని చూసి నవ్వుకుంటున్న తరుణంలో భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను విశిష్టతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేట్ యూనివర్సిటీస్ కో–కన్వీనర్ మౌనేశ్వర్ చారి మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప వ్యక్తి యొక్క జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "డ్రగ్ ఫ్రీ తెలంగాణ" కార్యక్రమాన్ని అభినందిస్తూ నేటి యువత గంజాయికి డ్రగ్స్ కి అలవాటు పడి తమ యొక్క జీవితాన్ని కుటుంబాన్ని రోడ్డున పడేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. చేడు దారిన పోకుండా స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకుని ఈ దేశ యువత ఈ దేశం యొక్క భవిష్యత్తు, సంపద మన యొక్క శక్తిని ఈ దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువుగా మలచడంలో ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంకురి శ్రీకాంత్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, నగర సంయుక్త కార్యదర్శి సంతోష్, నగర హాస్టల్స్ కన్వీనర్ తులసిరం,నగర గర్ల్స్ కన్వీనర్ కావ్యపవిత్ర ,హేమసుందర్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## యస్.వి.ఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నడిగూడెం, జనవరి 10,మన సాక్షి :**

మండల కేంద్రంలోని స్థానిక యస్ వి ఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి సంక్రాంతి సెలవు లను ప్రకటించిన నేపథ్యంలో ప్రిన్సిపాల్ కాసాని ఉపేందర్ ఆధ్వర్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో హరిదాసు, గంగిరెద్దు, వివిధ సాంప్రదాయ పద్ధతులలో వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులచే ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ మాట్లాడుతూ రైతులు భోగి భాగ్యాలతో సకల సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానసిక అనారోగ్యం, మేధో వైకల్యం న్యాయ సేవల కమిటీ గోడపత్రిక ఆవిష్కరణ

**నారాయణపేట టౌన్, జనవరి 10 మనసాక్షి :-**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ సూచనల మేరకు శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని సమావేశ మందిరంలో సెక్రటరీ లీ గల్ సర్వీసెస్, సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మానసిక అనారోగ్యం మరియు మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు న్యాయ సేవలు, చట్టాల పై అవగాహన కల్పించారు.మానసిక అనారోగ్యం కోసం ప్రత్యేక న్యాయ సేవల యూనిట్ ( ఎల్ ఎస్ యు ఎం) పథకం, 2024 కమిటీని ఏర్పాటుచేసి ఆ పథకంలో ఉన్న కమిటీ మెంబర్స్ ప్యానల్ అడ్వకేట్స్ మరియు పారా లీగల్ వాలంటీర్స్ లకు శుక్రవారం రెండు రోజుల ఓరెంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మానసిక అనారోగ్యం మరియు మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు న్యాయ సేవలు మానసిక అనారోగ్యం కోసం ప్రత్యేక న్యాయ సేవల యూనిట్ పథకం, 2024 నూతన కమిటీ సేవా దృక్పథంతో న్యాయ సేవలు అందించా లన్నారు. తదుపరి చట్టాలపై అవగాహన కల్పించి తగు సహాయక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎల్ ఎస్ యు ఎం పథకం, 2024 కమిటీ గోడ పత్రికలను ఆవిష్కరించారు. రాజ్యాంగపరమైన నిబంధనలో రాజ్యాంగం లో పిల్లల కోసం పొందుపరిచినటువంటి ఆర్టికల్స్ ని మరియు చట్టబద్ధ నిబంధనలో అధికారులకు సంబంధించినటువంటి సమాచారం శిక్షణ కార్యక్రమంలో వివరించారు. మానసిక అనారోగ్యం మరియు మేధవైకల్యం ఉన్నటువంటి వ్యక్తులకు జిల్లాలో లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ పర్సన్స్ విత్ మెంటల్ ఇల్నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ జిల్లాలో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఔట్రిచ్ మరియు అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా సంవత్సర కార్యక్రమాల క్యాలెండర్ ను అనుసరించి వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మేధోవైకల్యం మానసిక అనారోగ్యం ఉన్నటువంటి వ్యక్తులకు వారికి న్యాయపరమైన సేవలు అందించడానికి మనోన్యాయ యూనిట్ ఏం చేయాలనే అంశాలపై పూర్తిగా వారికి అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలోని మానసిక ఆరోగ్య కేంద్రాలలో, పోలీస్ స్టేషన్లలో, ప్రత్యేక కోర్టులు, రైల్వేస్టేషన్లో ,బస్టాండ్లు, బెగ్గర్స్ హోమ్స్, ఉమెన్స్ ప్రొటెక్షన్ హోమ్స్, ఇతర ప్రదేశాలలో ఈ కమిటీ మెంబర్స్ యొక్క పేర్లతో కూడిన గోడపత్రికలు అందుబాటులో ఉంటాయన్నారు. చిల్డ్రన్ హోమ్స్, మరియు ఇతర సంస్థలలో, జైలులో తాలూకా స్థాయిలో మరియు గృహ సందర్శన ద్వారా మేధోవైకల్యం మానసిక అనారోగ్యానికి సంబంధించినటువంటి వారికి కావాల్సినటువంటి న్యాయ సలహాలు ,అవసరాలు మరియు సహాయాల గురించి న్యాయపరమైన సేవలు ఏ విధంగా అందించాలనే అంశాలపై మనో న్యాయ యూనిట్ శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. అత్యవసర సమస్యలకు 15100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి తిరుపతయ్య, డిఫెన్స్ కౌన్సిల్స్ కే లక్ష్మీపతి గౌడ్, మరియు నాగేశ్వరి, న్యాయవాదులు,కమిటీ మెంబర్స్ మరియు ప్యారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అర్చకునినని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి
### దేవాలయ అభివృద్ధి కోటిన్నరకు పైగా వసూళ్లు

**సూర్యాపేట రూరల్,జనవరి 10, మన సాక్షి:**

అర్చకుడనని నమ్మించి దేవాలయంలో మోసపూరితంగా చేరి, దేవాలయానికి వచ్చిన భక్తులను అభివృద్ధి పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడిన నందయ్య అలియాస్ నందీశ్వర శర్మ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు గంగాధర సత్యనారాయణ గురువారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరకేశ్వరాలయంలో అర్చకునిగా చేరిన నందయ్య దేవాలయ అభివృద్ధి పేరుతో సుమారు కోటిన్నర పైగా వసూళ్లు చేశారని బాధితుల ద్వారా తెలిసిందన్నారు. గత ఆగస్టు నెలలో గ్రామ పెద్దల సమక్షంలో నందయ్య ను నిలదీయగా 3 రోజుల్లో లెక్క చెప్తానని రాత్రికి రాత్రే పరారైనట్లు చెప్పారు. ఇటీవల మళ్ళీ తిరిగి వచ్చేందుకు ప్రయత్నం చేస్తూ దేవాలయంలో పని చేస్తున్న సంతోష్ శర్మ పై దౌర్జన్యం చేసి గుడి తాళం చేతులు లాక్కున్నారన్నారు. రూ.8000 చెల్లించే జీతం కోసం లక్షల రూపాయల ఖర్చు చేస్తూ గ్రామంలో వర్గ విభేధాలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న నందయ్య అలియాస్ నందీశ్వర శర్మ పై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆయనతో పాటు భార్య, కుమారుని మొత్తం అకౌంట్ల స్టేట్మెంట్ తీసి విచారణ చేసి వసూళ్ళు చేసిన డబ్బులను దేవాలయ అభివృద్ధికి వినియోగించేలన్నారు. అనంతరం రూరల్ సీఐ రాజశేఖర్, డీఎస్పీ రవి లకు పిర్యాదు అందించి సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మాదాపూర్ లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ గాంధీ,జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి ( జనవరి 10) మన సాక్షి**

మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో నిర్వహించ తలపెట్టిన అభివృద్ధి పనులకు మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్, ఇజ్జత్ నగర్, సాయి నగర్, కాకతీయ హిల్స్, నవ భారత్ నగర్, యశోద హాస్పిటల్ వద్ద, ఆదిత్య నగర్, మాతృ శ్రీ నగర్ కాలనీలలో రూ. 4 కోట్ల 4 లక్షల 20 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సాగర్ రానున్న ఉప ముఖ్యమంత్రి

**నాగార్జునసాగర్, జనవరి,10, మన సాక్షి:**



నాగార్జునసాగర్ కు శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రానున్నారు. గత వారం రోజులుగా నాగార్జునసాగర్ లో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఆదివాసి, గిరిజన శిక్షణా శిబిరాల ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల ప్రాంగణంలోని హెలిప్యాడ్ను శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్,రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హైదరాబాదులో శనివారం ఉదయం 9.30 నిమిషాలకు బయలుదేరి10.15 నిమిషాలకు గురుకుల పాఠశాల ప్రాంగణంలోని హెలిపాడ్ లో దిగిన అనంతరం10.30 నిమిషముల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషముల వరకు శిక్షణ శిబిరాలు ముగింపు సభలో పాల్గొన్నవారు. తరువాత 1.00 గంటలకు తిరిగి బయలుదేరి వెళ్ళనున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఉపాధిహామీ పథకం పనులు

**కామారెడ్డి జిల్లా దోమకొండ, జనవరి 10 మన సాక్షి:**



మండల పరిషత్ కార్యాలయ%శీ% వద్ద ఏపీడి వమన్ రావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని ఆయా గ్రామలలో 2023-24 సంవత్సరం లో 1 కోటి 73 లక్షల రూపాయలతో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం డిఆర్ పిలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం లో దోమకొండ, ముత్యంపేట్,చింతామనుపల్లి, సీతారాంపూర్ గ్రామాలలో 2 లక్షల రూపాయలు ఎలాంటి ఎంబీ రికార్డ్, బిల్లులు లేకుండా మొక్కలకు నీటి సరఫరా చేశామని పీల్డ్ అసిస్టెంట్, టెక్నీకల్ అసిస్టెంట్ లు ట్యా%శీ%కర్ బిల్లులు చెల్లించారాని డిఆర్పిలు ప్రజా వేదిక లో తెలిపారు,దోమకొండ గ్రామం లో చనిపోయిన ఉపాధిహామీ కూలీ అకౌంట్ లో కూలీ డబ్బులు వేశారాని,వాచన్ వాడు పేమెంట్ అదనంగా చెల్లింపులు చేశారాని, నాటిన మొక్కలు యాభై శాతం చనిపోయాయని తెలిపారు.చింతామనుపల్లి గ్రామంలో సాగు భూమి లో ల్యాండ్ లేవలింగ్ పనులు చేశారాని, రైతుల పాసు పుస్తకాలు లేకున్నా ల్యాండ్ లెవలింగ్ పనులు చేశారాని మాస్టారు లో కొట్టి వెతలు ఉన్నాయాని,క్రీడా ప్రాంగణం పనులు ఎంబీ రికార్ద్ చేయకుండా బిల్లులు చేశారాని, గ్రామం లో 900 వందల మొక్కలు చనిపోయాయని తెలిపారు, ముత్యంపేట్ గ్రామంలో పీడర్ చలాన్ కాలువ పనుల ఎంబీ రికార్ద్ అదనంగా చేయడంతో పని ప్రదేశం లో కొలతలు చేయగా 80 వేయిల రూపాయలు అదనంగా చెల్లింపులు చేశారాని, క్రీడా ప్రాంగణంలో 82 శాతం, అవెన్యూ ప్లాంటేషన్ లో 55 శాత%శీ% మొక్కలు చనిపోయాయని, పని ప్రదేశంలో పేరు, బోర్డు ను ఏర్పాటు చేయడం లేదని తెలిపారు. అంబరిపేట గ్రామం లో వాచన్ వాడు అమౌంట్ అదనంగా చెల్లింపులు చేశారాని, తెలిపారు,వీటితో పాటు ఆయా గ్రామాలలో మాస్టారు లలో తప్పులు ఉన్నాయాని, కూలీలకు అదనంగా డబ్బులు చెల్లించారాని,ఉపాధి హామీ పథకం నిబంధనలు పాటించకుండా పనులు చేపట్టారని సామాజిక తనిఖీ డిఆర్ పిల్ తెలిపారు.. గ్రామాలలో నాటిన మొక్కలలో కొన్ని మొక్కలు చనిపోయావాని, ఉపాధి హామీ పనుల మాస్టారు లో కూలీ ల సంతకాలు లేకున్నా బిల్లు లు చేశారాని తెలిపారు. ఉపాధి హామీ లో సామాజిక బృందం సభ్యులు ప్రజా వేదిక లో అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఏపీవో రజని,, టీఏ లు, పీల్డ్ అసిస్టెంట్ లు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఉన్నారు.

# రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్

**శంకర్‌పల్లి: జనవరి 10:(మన సాక్షి):**



రంగారెడ్డి మహిళా అధ్యక్షురాలిగా శ్రీజ్యోతి బీమ్ భరత్ ఎన్నికయింది. శుక్రవారం గాంధీభవన్ లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతరావు చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆల్కలాంబ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు సహకారంతో పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూనే, మహిళా హక్కుల కోసం పనిచేస్తూ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన,ఆదివాసి శిక్షణా తరగతుల ముగింపు సభను జయప్రదం చేయాలి

**నాగార్జునసాగర్ , జనవరి,10, మన సాక్షి :**



గత వారం రోజులుగా నాగార్జున సాగర్లో నిర్వహిస్తున్న గిరిజన ఆదివాసి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల శిక్షణ శిబిరాల ముగింపు సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ,డిసిసి అధ్యక్షులు శంకర్ నాయకులు కోరారు. శుక్రవారం శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్న హిల్ కాలనీలోని ప్రాజెక్టు హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజన,ఆదివాసి శిక్షణ శిబిరాల ముగింపు సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. వీరితో పాటు రాష్ట్ర మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బాలు నాయక్ లతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు హాజరుకానునట్లుగా తెలిపారు. వారం రోజులు పాటు నిర్వహించిన శిక్షణ తరగతులలో విద్యా విధానంపై ఆకునూరి మురళి, భూభారతి పై సునీల్, ప్రొఫెసర్లు కోదండరాం, హరగోపాల్, కంచ ఐలయ్యలు, ఏఎసిసి సభ్యులు, సిడబ్ల్యుసి సభ్యులు శిక్షణకు హాజరైన వారికి ఎన్నో విషయాలపై అవగాహన కల్పించారన్నారు. శనివారం నిర్వహించే ముగింపు సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**నాచారం,జనవరి10,మన సాక్షి:**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నాచారం ఎచ్ ఏం టీ నగర్ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ఉత్తరం ద్వారం దర్శనం చేసుకుని ప్రత్యేక పూజకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, హన్మంత్ బిరాదర్,శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,గందమల్ల గోపి శ్రీనివాస్ యాదవ్, శ్రీధర్ రెడ్డి,సురేందర్, రమేష్, క్రాంతికుమార్, మోర నర్సింహారెడ్డి, నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, మంజులవాణి తదితరులు పాల్గొన్నారు

# 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోండి

## ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్



**నారాయణపేట టౌన్, జనవరి 10 మనసాక్షి :-**

జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను జిల్లాలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని 108 అంబులెన్స్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలు మరియు వాటి పనితీరును మందులు మరియు రికార్డులను పరిశీలించారు. కాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కేసు వచ్చిన వెంబడి సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్ కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని, అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులను వృధా చేసుకోవద్దని కోరారు. నారాయణపేట జిల్లా పరిధిలోని అందరూ కూడా 108 సేవలను ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్ మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లు పైలట్ లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



**మల్లాపూర్ జనవరి 10: మన సాక్షి**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ మెరకు మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో మరియు , వాల్గొండా గోదావరి ఒడ్డున ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి భక్తులు వందలాది సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలను చెల్లించుకున్నారు. కాగా ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిక్కిరిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# ఆర్గానిక్ ప్రొడక్ట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**

దేవరకొండ పట్టణ పరిధిలోని శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయం ప్రాంగణంలో లోకసాని పద్మ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ప్రొడక్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్,ఫార్మర్ వెల్ఫేర్ చైర్మన్ కోదండ రెడ్డితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ లోకాసాని పద్మ రెడ్డి కుంకుడుకాయలు మరియు ఇతర ప్రకృతి ఉత్పత్తులతో తయారు చేసిన షాంపూ డిష్ వాషర్,ఫ్లోరో క్లీనర్, హ్యాండ్ వాష్ మరియు వ్యవసాయమునకు ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ మరియు ఫంగిసైడ్ తయారు చేయడం అభినందనీయం అన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా ఎదుల నుంచి డిండి ప్రాజెక్టు నీటిని తీసుకురావడం కోసం మంత్రి వర్గం ఆమోదించింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రైతులను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ, రైతాంగాన్ని కావాల్సిన పెట్టుబడి సహాయాన్ని సంక్రాంతి పండుగ నాటికి అర్హులైన వారందరికీ ఎకరాకు 6000 రూపాయల చొప్పున రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయబోతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ చైర్మన్ కోదండ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ ల సంఘం అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, దామోదర్ రెడ్డి,వ్యవసాయ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, సీనియర్ నాయకులు కర్నాటి లింగా రెడ్డి,బ్రహ్మ శ్రీ సూర్య నాయరణ స్వామి,అధ్యక్షులు శ్రవణ్ , కోశాధికారి కర్నాటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి

**నాచారం,జనవరి10,మన సాక్షి:**



విద్యార్థులకు విద్యపట్ల ఆసక్తి ఉందా క్రీడల పట్ల ఆసక్తి ఉందా గ్రహించి దానికి అనుగుణంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యను అందించాలని ద్రోణాచార్య అవార్డు గ్రహీత, జాతీయ అథ్లెట్ కోచ్ రమేష్ నాగపురి, భారత పారా ఒలంపిక్ అథ్లెట్ జీవంజి దీప్తి తెలిపారు. నాచారం లోని దక్కన్ స్ప్రింగ్ గ్లోబల్ స్కూల్ లో స్పోర్ట్స్ ఫెస్ట్ రెండవ రోజును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్ నాగపురి, భారత పారా ఒలంపిక్ అథ్లెట్ జీవంజీ దీప్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ నాగపురి మాట్లాడుతూ పాఠశాల లో జరుగుతున్న కార్యక్రమాలను క్రీడలకు ఇస్తున్న ప్రాముఖ్యతను కొనియాడారు. చిన్నతనం నుండి క్రీడలపై ఆసక్తి ని పెంచుకొని ఏదో ఒక ఆట ఆడే విధంగా చూడాలన్నారు. పాఠశాల విద్యార్థులు మంచి ఫిట్ గా ఉన్నారన్నారు. రానున్న కాలంలో విద్యార్థులను జాతీయస్థాయిలో ఆడించే ప్రయత్నం చేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. దానికి నా వంతు సహకారం అందిస్తానని రమేష్ తెలిపారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ చైర్మన్ నవనీత రావు, ఎండి నవీన్ లు మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రారంభం నుండి విద్య తో పాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తూ అన్ని రకాల క్రీడలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. రెండవ రోజు హైస్కూల్ విద్యార్థులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కోర్ హెడ్ కిషోర్, ప్రిన్సిపాల్ సుమా మీనన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడుగా సుధాకర్

**నేలకొండపల్లి, జనవరి 10 మన సాక్షి:**



బీజేపీ మండల అధ్యక్షుడు గా మండలం లోని కొత్తకొత్తూరు కు చెందిన పాగర్తి సుధాకర్ ను నియమించారు. ఇటీవల పార్టీ సంస్తాగత ఎన్నికల పక్రియ పూర్తి కావటంతో ఎన్నికల అధికారులు మండల అధ్యక్షుడు గా సుధాకర్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నూతన అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడారు....మండలం లోని పార్టీని తిరుగులేని శక్తి గా తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కృషి చేస్తానని పేర్కోన్నారు. బూత్ కమిటీల ప్రకారం కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక కార్యచరణ ను రూపొందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లో పార్టీ సత్తా చూపేందుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం - అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు గ్రామ . స్థాయిలో ఆందోళనలు నిర్వహిసామని పేర్కోన్నారు. తన పెనమకంలో స్థానిక సంస్థల ఎన్నికల లో పార్టీ సత్తా చూపేందుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు గ్రామ స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కోన్నారు. తన పై నమ్మకంలో పార్టీ మండల అధ్యక్షుడు గా బాధ్యతలు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొండపల్లి శ్రీధర్రెడ్డి, గల్లా సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ ను పలువురు అభినందించారు.

# ఏల్లుపేటలో సహకార సంఘాన్ని మంజూరు చేయాలి

## డిసిఒకు వినతి పత్రం అందజేసిన పలువురు గ్రామస్తులు.

**టేక్మాల్ జనవరి 10 మన సాక్షి**



టేక్మాల్ మండలం పరిధిలోని ఏల్లుపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము ఏర్పాటు చేయాలని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని డిసిఓ కార్యాలయంలో వేల్పుగొండ, కమ్మరికత్త, సురంపల్లి, బోడగట్టు, సిఎం తండా, షాబాద్ , వెంకటపూర్, సంగ్య తండా, గ్రామస్తులు కలసి ఇంచార్జ్ డిసిఒ కరుణాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ పిఎసిఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి టేక్మాల్ మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, వివిధ గ్రామాల పెద్దలు బోరంచ సాయిలు లక్ష్మారెడ్డి. భూమ్ రెడ్డి. సంజీవరెడ్డి. హనుమ గౌడ్. బిక్షపతి, ప్రేమ్ కుమార్, భూమయ్య జక్కుల పెంటయ్య. రాములు. సంతు నాయక్, రాజు రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ను కౌలు రైతులకు కూడ వర్తింపచేయాలి



**నేలకొండపల్లి, జనవరి 10 మన సాక్షి:**

రైతు భరోసా ను కౌలు రైతులకు కూడ వర్తింపచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ను స్థానిక తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఎటువంటి ఆంక్షలు లేకుండా మ్యానిఫెస్టో లో పేర్కోన్న విధంగా రూ.2 లక్షల వ్యవసాయ రుణమాఫీ హామీ ని సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలను విడుదల చేయాలని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ను చెల్లించాలని డిమాండ్ చేశారు. పీయం ఫసల్ భీమా యోజన పథకం ను వెంటనే అమలు చేయాలని కోరారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల కన్వీనర్ కళ్యాణపు నాగేశ్వరరావు, ఎలిగేటి నరసింహారావు, ' రాపలి కొండలు. కొండా హర్షవర్ధన్ కందరబోయిన గోపి చందా ప్రవీణ్, గుండెపొంగు క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం

**దేవరకొండ,జనవరి 10,మన సాక్షి :**

దేవరకొండ మున్సిపాలిటీలో మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ అధ్యక్షతన మునిసిపల్ నందలి అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ మాట్లాడుతూ...ఆస్తి పన్నులు, నీటి కులాయిల బిల్లులు, వాణిజ్య లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని ఆదేశించారు. భువన్ సర్వే, పందులు, కుక్కలు మరియు కోతులు బెడద లేకుండా చూడాలని అధికారుల సూచనలు చేశారు. అదేవిధంగా ప్రజలు కూడా సహకరించి బిల్లులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పట్టణ ప్రజలను కోరారు. అదేవిధంగా పట్టణంలో ని దుకాణాల ముందు చెత్త వేయకుండా చూసుకోవాలని వ్యాపార యజమానులకు కోరడం జరిగింది.




**చేత్త మరియు నిషేధ ప్లాస్టిక్ పై చలానా:**
ఎక్కువ చెత్తను రోడ్డుపై కుమ్మరిస్తే.. 1000 నుండి,2000 ప్లాస్టిక్ కు సంబంధించిన అన్ని రకాల నివేదన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను ఉపయోగిస్తే అమ్మిన చిన్న వ్యాపారులపై 100 నుండి 2000 వరకు చలాన వెయ్యబడును.ప్లాస్టిక్ కు సంబంధించిన అన్ని రకాల నిషేధిత ప్లాస్టిక్ మరి క్యారీ బ్యాగులను ఉపయోగిస్తున్న మరియు అమ్మిన హోల్సేల్ వ్యాపారులపై 5000 నుండి 50,000 వేల వరకు జరిమానా విధించి వారిపై కార్యాలయ చట్ట ప్రకారము షాప్ సీల్ చేసి వారిపై కేసు నమోదు చేయబడును. మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ పట్టణ ప్రజలకు సూచన..పట్టణ ప్రజలు,వ్యాపారస్తులు, కార్యాలయాలు, పాఠశాలలు, హాస్టల్స్, కళాశాలలో, హొటల్స్ మరియు రెస్టారెంట్స్ మొదలైన యజమానులు సూచన ఉల్లంఘించకుండా పట్టణాన్ని పరిశుభ్రం ఉంచుటకు సహకరించగలరు తెలిపారు. ఈ సమావేశం లో రెవిన్యూ ఆఫీసర్ ఆరిఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాకేశ్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడు గా సుధాకర్

**నేలకొండపల్లి, జనవరి 10 మన సాక్షి:**



బీజేపీ మండల అధ్యక్షుడు గా మండలం లోని కొత్తకొత్తూరు కు చెందిన పాగర్తి సుధాకర్ ను నియమించారు. ఇటీవల పార్టీ సంస్తాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి కావటంతో ఎన్నికల అధికారులు మండల అధ్యక్షుడు గా సుధాకర్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నూతన అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడారు....మండలం లోని పార్టీని తిరుగులేని శక్తి గా తీర్చిదిద్దేందుకు తమ వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బూత్ కమిటీల ప్రకారం కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక కార్యచరణ ను రూపొందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లో పార్టీ సత్తా చూపేందుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం - అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు గ్రామ . స్థాయిలో ఆందోళనలు నిర్వహిసామని పేర్కొన్నారు. తన పెనమకంలో స్థానిక సంస్థల ఎన్నికల లో పార్టీ సత్తా చూపేందుకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు గ్రామ స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. తన పై నమ్మకంలో పార్టీ మండల అధ్యక్షుడు గా బాధ్యతలు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కొండపల్లి శ్రీధర్రెడ్డి, గల్లా సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ ను పలువురు అభినందించారు.

# కొత్త రేషన్ కార్డులపై ఆశావాహులు ఆశలు

**నేలకొండపల్లి, జనవరి 10 మన సాక్షి:**

కొత్తగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి.సుమారు దశాబ్దకాలంగా ఎదురు చూస్తున్న పేదల ఎదురుచూపులు ఫలించనున్నాయి. ఈ నెల 26 నుంచి రేషన్ కార్డులు జారీకి చర్యలు చేపడుతున్నా రు. రేషన్ కార్డుదారులకు త్వరలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించడంతో దరఖాస్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. గత పదేళ్ల గా రేషన్ కార్డుల జారీ లేకపోవడంతో వేలాది మం ది ఎదురు చూస్తున్నారు. జిల్లాలో వేల కుటుంబా ల్లో పెళ్లి అయిన యువతి, యువకులు తల్లిదండ్రు లతో విడిపోయి వేరే కాపురం ఉండడం, గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వలస వెళ్లడం తదితర పరిణామాలు చోటు చేసుకు న్నాయి. కానీ కొందరు పురుషుల పేర్లు తల్లిదండ్రుల కార్డుల్లోనే ఉండడం, వారి భార్యాపిల్లల పేర్లు పొందుపరిచే అవకాశం కల్పించలేదు. దీంతో ఆ కుటుంబాలకు



ప్రభుత్వ పథకాలు అందడం లేదు. ప్రభుత్వ పథకాల్లో లబ్ది పొందాలంటే ఆహారభ ద్రత కార్డు తప్పనిసరిగా ఉండాల్సిందే. రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మిగిలారు. సుదీర్ఘకాలంగా నూతన కార్డు లు జారీ చేయకపోవడంతో ఎంతోమంది అర్హులు పథకాలకు దూరమవుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీలకు రేషన్ కార్డు నే ప్రామాణికంగా తీసుకోవడంతో నిరుపేదలు కార్డు లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. పథకాలు పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నా తెల్ల రేషన్ కార్డు నిబంధన ప్రతిబంధకంగా మారుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఒక్కసారి మాత్రమే కొత్త రేషన్ కార్డులు జారీ చేసింది. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి దాని ప్రకారం ఒకసారి రేషన్ కార్డు ల జారీ, పింఛన్ మంజూరు చేశారు. ఆ తర్వాత కొత్తవాటి జోలికి వెళ్లలేదు. ఆ తర్వాత 2014 నుంచి కొత్త కార్డుల జారీ చేయలేదు. కరోనా సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డు ఉన్న లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు అందజేశారు. దీంతో కార్డు లేని కుటుంబాల్లో అర్హులు ఉన్నా లబ్ది పొందలేకపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన క్రమంలో రేషన్కార్డులు అందజేస్తామని ప్రకటించింది. అందులో భాగంగానే ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించి ఆన్ లైన్ లోనమోదు చేశారు. దీంతోపాటు కార్డుల్లో చేర్పుల కోసం కొందరు దరఖాస్తు చేసుకుంటే.. పెళ్లి చేసుకుని తల్లిదండ్రుల నుంచి వేరుగా జీవనం సాగిస్తున్న కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. గతంలో కార్డుల్లో మార్పులు, చేర్పులకు వెసులుబాటు లు కల్పించకపోవడంతో వేలాది మంది పేద లు స్థానికంగా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నా ప్రయోజనం లేకపోయింది. తాజాగా సీఎం ప్రకటనతో సదరు దరఖాస్తులకు మోక్షం కలిగే అవ కాశం ఉంది.

ఈ దరఖాస్తులపై కూడా అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి అర్హులకు త్వరగా కార్డు లు అందించాలని కోరుతున్నారు.

# ముక్కోటి ఏకాదశి ఘనమైన పూజలు,

**ధర్మారం, జనవరి,10:మన సాక్షి,**

ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో,ధనుర్మాసం పురస్కరించుకొని శ్రీ వైకుంఠ ఏకాదశి ముక్కోటి ఏకాదశి సందర్భంగా, ఉత్తర దారం ద్వారా దర్శనం పూజ నాలుగున్నర4-30 నిమిషాలకు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది,వైకుంఠనాథుని కృపకు పాత్రులై ప్రజలు సంతోషంగా రకరకాల పూజలతో శ్రీవారిని దర్శించుకున్నారు, ధనుర్మాసం పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా,కేతిరెడ్డి జలజ శ్రీనివాస్ రెడ్డి,దేవాలయానికి పంచాపాత్రలు పూజట పాత్రలను బహూకరించారు, ఈ కార్యక్రమంలో రామాలయం పూజారి శ్రీమన్నారాయణ, రామాలయం వ్యవస్థాపకులు పద్మజ జితేందర్ రావు, పెద్దపల్లి మన సాక్షి స్టాప్ రిపోర్టర్ దేవి రాజలింగు,వాలా కమల, గోపులపురం అంజలి శ్రీనివాస్, జీడిగి కిషన్, గోలి ప్రణతి సత్యం, బొమ్మవరపు వేణుగోపాలరావు, ఆర్ఎస్ఎస్, ధర్మారం ఇన్చార్జి ఇప్పనపల్లి సురేందర్,



మామిడి శెట్టి శ్రీనివాస్, ఓరం చిరంజీవి దంపతులు,మహిళలు భక్తులు ధర్మార ప్రజలు పాల్గొన్నారు,

# సంక్రాంత్రి సంస్కృతి సాంప్రాదాయాలకు ప్రతీక

**నేలకొండపల్లి, జనవరి 10 మన సాక్షి:**

సంక్రాంత్రి సంస్కృతి సాంప్రాదాయాలకు ప్రతీక అని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంత్రి సూచన మేరకు, ఆయన వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి 500 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొనటం విశేషం. వారి వద్దకు వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. ప్రోత్సాహించటంతో వారు సంతోషపడ్డారు. అనంతరం విజేతలకు ఆమే చేతుల మీదుగా బహుమతులు అందించారు. పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...రంగుల వల్లులు మన సంస్కృతి కి ప్రతీకలు అన్నారు. ముగ్గుల పోటీకి ఇంత పెద్ద ఎత్తున మహిళలు రావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతీ తెలుగు వారు అంగరంగ వైభవంగా నిర్వహించే అతి పెద్ద పండుగా సంక్రాంత్రి అన్నారు. ప్రతీ ఇళ్లు సంతోషాలతో జరుపుకోవాలని అన్నారు. అష్టఐశ్వర్యాలతో



తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ ఎంపీపీ వజ్జా రమ్య. నాయకులు శాఖమూరిరమేష్, కొడాలి గోవిందరావు, కె.నాగేశ్వరరావు, జెర్రిపోతుల అంజిని, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, కుక్కల హనుమంతరావు, చెరువు స్వర్ణ, భద్రయ్య, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, రేగూరి వాసవి, యడవల్లి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మేకల వెంకటేశ్వర్లు, గుండా బ్రహ్మం, గరిడేపల్లి రామారావు, కొమ్మూరి నరేష్, కడియాల శ్రీనివాసరావు, దోసపాటి శేఖర్, కొమ్మినేని విజయాబాబు, కడియాల నరేష్,మామిడి సుభద్ర, బీ.నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీబాలాజీ మెడికల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**పీఏపల్లి,జనవరి 10,మన సాక్షి:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంగడిపేట ఎక్స్ రోడ్ నందు శ్రీ బాలాజీ మెడికల్ సంజీవని క్లినిక్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను స్థానికేతులతో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా స్థానికేత్రులు

మాట్లాడుతూ 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఎల్లవేళలా అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణయ్య మెడికల్ షాప్ యజమాన్యం కళ్యాణ యాదవ్ బొల్లు గోవిందు వీరమల్ల సతీష్ కుమార్ మద్దిమడుగు అచ్చి త్ కుమార్ షేక్ అక్బర్ నీలం లక్ష్మయ్య మండలి జోజి రామావత్ శీను వరికుప్పల అంజి వీరమల్ల గురు ప్రసాద్ బోదాసు విజయ్ తదితరులు ఉన్నారు.

# మాజీ సైనికులకు పెరుగుతున్న ప్రాముఖ్యత

**నాచారం,జనవరి10,మన సాక్షి:**



కాంగ్రెస్ ప్రభుత్వం లో మాజీ సైనికులకు ప్రాముఖ్యత పెరుగుతుందని మాజీ సైనికుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంతోష్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయ ఉద్యోగుల ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు మాజీ సైనికుడు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ లతోపాటు ఎన్నికలో ఎన్నికైన వారిని ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి లు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో మాజీ సైనికులకు ప్రాముఖ్యత లేదని, పట్టించుకోలేదన్నారు. నేడు సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గా మాజీ సైనికుడు గెలవడం హర్షించదగ్గ విషయమన్నారు. మాజీ సైనికుడు అధ్యక్షుడిగా గెలవడం, మాజీ సైనికుడికి పార్టీ లో సంయుక్త కార్యదర్శి గా పదవి ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం లో మాజీ సైనికులకు పెరుగుతున్న ప్రాముఖ్యత నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నవీన్, అయేషా, తబూస్సం, అదనపు కార్యదర్శి భూక్యా, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, నీరజ, వంశీధర్, యామిని, రాజేశ్వర్, కోశాధికారి కైలాసం లు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకుఅవగాహన.

**నారాయణపేట టౌన్, జనవరి 10 మనసాక్షి :-**

జిల్లా కేంద్రం ఎర్రగుట్ట దగ్గర ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీవో మేఘా గాంధీ సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు రోడ్డు భద్రత నియమాలు అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విద్యార్థులచే అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నారాయణపేటలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా తమ గమన స్థానాలకు చేరుకోవాలని అందుకోసం ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. ముఖ్యంగా వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీడ్ బెల్ట్ ధరించాలని తల్లిదండ్రులకు తెలపాలని కోరారు. అలాగే విద్యార్థులు అపరిచిత వ్యక్తుల నుండి



అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా కొత్త వ్యక్తులు డబ్బులు ఆశ చూపిన తినుబండారాలు ఇచ్చిన వాటిని తీసుకోరాదని, ఎవరైనా కొత్త వ్యక్తులు వారు చెప్పే మాయ మాటలు నమ్మకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎవరైనా ఆపద సమయంలో ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.




# రక్త పరీక్షల గ్రూప్ క్యాంప్ విజయవంతం.

**నారాయణపేట టౌన్, జనవరి 10 మనసాక్షి :-**

స్వామి వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఏకాగ్రతను ,జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉందని స్నేహ హాస్పిటల్ అధినేత డాక్టర్. డి .మదన్ మోహన్ రెడ్డి అన్నారు.స్వామి శ్రీ వివేకానంద జయంతి వారోత్సవాల సందర్భంగా స్నేహ హాస్పిటల్ మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బ్లడ్ గ్రూప్ క్యాంప్ విజయవంతమైనది.ఈ సందర్భంగా నిర్వహించిన క్యాంపులో 120 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి బ్లడ్ గ్రూప్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా అధ్యక్షుడు నరేష్,జిల్లా కార్యదర్శి చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. సునీత ,మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# డబుల్ లొల్లి పురుగు మందు డబ్బాలతో నిరసన



**నేలకొండపల్లి, జనవరి 10 మన సాక్షి:**

అర్హత లేని వారికి అందించి.. అర్హత ఉన్న వారికి ఇవ్వకుండా... గ్రామ సభ నిర్వహించకుండా డబుల్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఏకపక్షంగా చేశారని ఆరోపిస్తూ గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. పురుగు మందు డబ్బాలతో ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనటంతో అధికారులు ఘటనా స్థలం కు సందర్శించి... ఆందోళనకారులతో చర్చించి... ఆందోళన విరమించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆచార్లగూడెం లో పంపిణీ కి సిద్ధంగా ఉన్న 18 డబుల్ ఇళ్లు వద్ద ఉద్రికత్త, పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం డబుల్ ఇళ్ల ను సిద్ధం చేస్తుండుగా గ్రామస్తులు పనులు అడ్డుకున్నారు. ఇళ్ల వద్ద గ్రామస్తులు కొంత మంది నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల వద్దకు అధికారులు రాకుండా ముళ్ల కంచె ను వేసి నిరసన వ్యకం చేశారు. లబ్దిదారులను గ్రామ సభ.నిర్వహించకుండానే కొంత మంది ఏకపక్షంగా ఎంపిక చేశారని ఆందోళన చేపట్టారు. కొంత మంది మహిళలు పురుగు మందు డబ్బాలు పట్టుకుని ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. ఎంపిక చేసిన వారిలో అనర్హులు ఉన్నారని... అర్హత కలిగిన వారికి మాత్రమే అందించాలని డిమాండ్ చేశారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న నేలకొండపల్లి తహశీల్దార్ జె. మాణిక్యరావు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు ఘటనా స్థలం కు చేరుకున్నారు.ఆందోళనకారులతో చర్చించారు. ఇంకా అర్హత కలిగిన వారు ఉంటే జాబితా ను ఇవ్వాలని, ఈ విషయం ను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పటంతో లబ్ధిదారులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టాలీవుడ్ యాక్టర్ బిందు చంద్రమౌళికి (పుష్ప -2 ఫేమ్) మరకత శివాలయానికి ఆహ్వానం

**శంకర్పల్లి: జనవరి 10:(మన సాక్షి):**

శంకర్పల్లి మండల చందిప్ప గ్రామంలోని 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి టాలీవుడ్ నటి (పుష్ప - 2 ఫేమ్) బిందు చంద్రమౌళిని ఆహ్వానించారు. ఆలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి శుక్రవారం నగరంలో నటిని మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. అతి త్వరలో సమయం చూసుకొని శివాలయానికి వస్తానని నటి తెలిపినట్టు చైర్మన్ పేర్కొన్నారు.



Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# మంగపేట ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మంగపేట, జనవరి 10 మన సాక్షి**



మంగపేట మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు ఏర్పాటుచేసి, రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సంబరాలలో విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోదెం మేనక మాట్లాడుతూ సంక్రాంతి అనేది సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడం వల్ల జరిగే మకర సంక్రమణ రోజునే మకర సంక్రాంతిగా తెలుగు ప్రజలు జరుపుకుంటారన్నారు. పండుగలు అనేవి మన సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యతను, విశేషాన్ని తెలియచేయడానికి సందర్భోచితంగా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, సామ్రాజ్యం, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం వెంకటస్వామి ఉన్నత, ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**గొందిగూడెం పాఠశాలకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణి**

మండల పరిధిలోని గొందిగూడెం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిని పోదెం మేనక సందర్శించి పాఠశాలలో ఉన్న 20 మంది విద్యార్థులకు రూ.5 వేల విలువైన స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్సిల్స్ లను నరసింహసాగర్ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి దేవేందర్ ఆర్థిక సహకారంతో అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ పాఠశాలల అభివృద్ధి కి దాతలు సహకరించి విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడాలని కోరారు. విరాళం అందించిన దేవేందర్ కి మండల విద్యాశాఖ తరపున, పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సూక్య, గ్రామానికి చెందిన శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# 100% ఇంటి పన్నులు వసూలు చేయాలి:

**శంకర్‌పల్లి: జనవరి 10: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని కమిషనర్ శ్రీనివాస్ బిల్ కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం కమిషనర్ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి, పట్టణ పారిశుద్ధ్య నిర్వహణకు, పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్ కొరకు మార్చ్ 31 చివరి తేదిగా నిర్ణయించబడింది అని కమిషనర్ చెప్పారు. కావున పట్టణ ప్రజలు పట్టణ పరిధిలో గల స్థలములకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్చ్ 31 చివరి తేది అని, తదుపరి ప్రజలపై అధిక భారం పడే అవకాశం ఉన్నందున త్వరితగతిన ఎల్ఆర్ఎస్ వెరిఫికేషన్ చేయించుకొని ఎల్ఆర్ఎస్ ఆమోదం పొందగలరని తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజర్ అంజన్ కుమార్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి - పటాన్‌చెరు మధ్య ఎలక్ట్రిక్ బస్సు ప్రారంభం

**శంకర్‌పల్లి: జనవరి 10: (మన సాక్షి):**

శంకర్‌పల్లి - పటాన్‌చెరు మధ్య ఎలక్ట్రిక్ బస్సు శుక్రవారం నుండి ప్రారంభమైందని కంట్రోలర్ గోపాల్ రెడ్డి తెలిపారు. కంట్రోలర్ మాట్లాడుతూ 518 నెంబర్ గల ఈ బస్సు ఉదయం గం. 8.00, 9.30, మధ్యాహ్నం 2.00, 4.00, సాయంత్రం 6:30 శంకర్‌పల్లి నుండి పటాన్‌చెరు బస్టాండుకు బయలుదేరుతుందని చెప్పారు. శంకర్‌పల్లి నుండి బుల్కాపూర్, మోకిల, కొండ కల్, ఘనాపూర్ మీదుగా పటాన్‌చెరు చేరుతుందన్నారు. పట్టణ, మండల ప్రజలు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, మహిళలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.




# రూటా ఖాన్‌కు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం

**నేడు హైదరాబాద్ లో ప్రదానం**

**ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందనలు**

**మదనపల్లి, జనవరి 10, మన సాక్షి :**



స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న పఠాన్ మహమ్మద్ ఖాన్ జాతీయ స్థాయి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపికయ్యారు. హైదరాబాద్ కు చెందిన తెలుగు వెలుగు సాహితీ వేదిక, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సంయుక్తంగా ఏటా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులను ప్రదానం చేస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 11 న హైదరాబాద్ లోని త్యాగరాయ కళాక్షేత్రంలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొనే కార్యక్రమంలో మహమ్మద్ ఖాన్ స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారాన్ని అందుకోనున్నారు. మహమ్మద్ ఖాన్ ఇదివరకు సర్వ శిక్షా అభియాన్ లో అకడమిక్ మానిటరింగ్ అధికారి గా, కమ్యూనిటీ మొబైలేజేషన్ అధికారి గా, ప్రత్యామ్నాయ పాఠశాలల సమన్వయ కర్త గా వివిధ హోదాలలో పని చేశారు.ముఖ్యంగా బడి మానేసిన విద్యార్థుల కోసం నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో పాల్గొని అనేక మంది పిల్లలను బడిబాట పట్టించి వారి భవిష్యత్తు కు బాటలు వేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో గతంలో వెలువడే కస్తూరి ద్వైమాస విద్యా పత్రిక లో కస్తూరి పువ్వు శీర్షిక న కేజీబీవీ విద్యార్థినుల విజయ గాధలను రాశారు. స్వతహాగా చేతిరాత నిపుణైన ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితం గా చేత రాత పై శిక్షణ ఇస్తుంటారు. రాష్ట్ర ఉర్దూ టీచర్ల సంఘం (రూటా) కు రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఉంటూ ఉర్దూ భాషాభివృద్ధి లో భాగంగా గత 25 సంవత్సరాలుగా ఉర్దూ కవీ సమ్మేళనాలు, ఉర్దూ సదస్సులు నిర్వహిస్తున్నారు.విద్యా శాఖకు ఆయన చేసిన సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆయనకు లైఫ్ టైమ్ అఛీవ్ మెంట్ అవార్డుతో సత్కరించింది. కాగా జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైన మహమ్మద్ ఖాన్ కు స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా, టౌన్ బ్యాంకు ఛైర్మన్ నాదేళ్ల విద్యాసాగర్, కురబ సంఘ రాష్ట్ర డైరెక్టర్ వలిగట్ల వెంకటరమణ, విజయభారతి విద్యా సంస్థ అధినేత డాక్టర్ ఎన్. సేతు తదితరులు అభినందనలు తెలిపారు.

# తెలుగు వారి సంస్కృతి సంక్రాంతి

**- డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి**



**మదనపల్లి, జనవరి 10, మన సాక్షి :**

సంక్రాంతి పండగ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకయని అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నాదేళ్ల విజయభాస్కర్ చౌదరి అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కళాశాలలో శుక్రవారం పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. రంగవల్లులు వేశారు. సాంప్రదాయ వస్త్ర దారణంతో కనువిందు చేశారు. మహిళలు ఆడారు పాడారు. భోగి మంటలు వేసి కోలాటం వేశారు. డ్యాన్సులు, గాలిపటాలు ఎగురవేయడం అలరించాయి. ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే కొత్తదనానికి స్వాగతమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పండగను ఉత్సాహంగా జరుపుకోవాలని ముఖ్యంగా రైతులు పాడి పంటలతో బాగుండాలని ఆకాంక్షించారు. సంక్రాంతి సందర్భంగా కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని కోరారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.

**నారాయణపేట టౌన్, జనవరి 10 మనసాక్షి:-**

జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సింగారం కూడలి దగ్గర ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో5 తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఇట్టి ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ పాఠశాలలో చదువుతున్న బోనఫైడ్, మరియు కులం సర్టిఫికెట్, ఆదాయ దృవపత్రము, జనన ధ్రువపత్రం, ఆధార్ కార్డు విద్యార్థి యొక్క ఫోటో జతపరిచి హెచ్ టి టి పి//టీజీ సి ఈ టి. సి జి జి. జి ఓ వి. ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 1 అని తెలిపారు. కావున పరిసర మండల, స్థానిక ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# శబరిమల యాత్రకు బయలు దేరిన గురు స్వామి

**నారాయణపేట టౌన్ , జనవరి 10 మనసాక్షి :-**



నారాయణపేట పట్టణంలో అయ్యాప్ప స్వాములు కార్తీక మాసం లో అయ్యాప్పమాల ధరించి నలబైఒక్క రోజు దీక్ష పూర్తి చేసుకుని శబరిమల యాత్రకు స్థానిక అయ్యాప్ప దేవాలయంలో శుక్రవారం ఇరుముడి కట్టుకుని శబరిమల శబరిమల యాత్ర కు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యుత్ కాంట్రాక్టర్ జిల్లా అధ్యక్షుడు పోలెమోని కృష్ణ 19 పాదం గురు స్వామి , పోలెమోని గోవింద్ రాజు 13 పాదం , పోలెమోని వంశీ కత్తి స్వాములు శభరీమల యాత్ర వేళ్ళి అయ్యాప్పస్వామికి ఇరుముడి సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు ప్రత్యేక వాహనంలో బయలు దేరారు.

# కష్టపడండి భవిష్యత్తు మనదే: చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**శంకర్‌పల్లి: జనవరి 10: (మన సాక్షి):**

బిజెపి పార్టీ కొరకు ప్రతి ఒక్కరు ఇప్పుడు బాగా కష్టపడితే భవిష్యత్తు మనదే అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల, మున్సిపల్ నాయకులు నగరంలోని ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాలలో, వార్డులలో ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను తెలిపి వివరించాలని ఎంపీ సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాములు గౌడ్, మాజీ ఎంపీపీ నరసింహ, మున్సిపల్ ఇన్చార్జి వాసుదేవ్ కన్నా, నాయకులు భయానంద్, ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

# రంగవల్లులు తెలుగు సంస్కృతికి ప్రతీకలు

**నల్లగొండ, జనవరి 10, మన సాక్షి:**




రంగవల్లులు తెలుగు సంస్కృతికి నిదర్శనమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డా. ఉపేందర్ అన్నారు. శుక్రవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో సాంస్కృతిక శాఖ,మహిళా సాధికారికత విభాగాల ఆధ్వర్యంలో రంగోలి పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల ఫలితాలను ప్రకటించిన ఉపేందర్ మాట్లాడుతూ ముగ్గులు తెలుగువారి సాంస్కృతిక వారసత్వమని అన్నారు. విద్యార్థినులు తెలుగు సంస్కృతిని కాపాడడం అభినందనీయమని అన్నారు. జీవితంలో అనేక రంగులున్నట్లుగానే రంగవల్లిలోణి రంగులు జీవిత తాత్వికతను చాటి చెప్తాయని అన్నారు. ఈ పోటీల్లో డిగ్రీ కేటగిరీలో ప్రథమ బహుమతి గాయత్రి, సూర్యకళకు, ద్వితీయ బహుమతి శివాని, బాంధవ్య, తృతీయ బహుమతి రమ్య, సంయుక్తలకు లభించింది. పిజి కేటగిరీలో ప్రథమ బహుమతి బండారి మనీష, ద్వితీయ బహుమతి పావని, కీర్తి, తృతీయ బహుమతి రాణి, కీర్తిలకు లభించాయి. మహిళా అధ్యాపకులకు జరిగిన పోటీల్లో ప్రథమ బహుమతి మహేశ్వరీ, ద్వితీయ బహుమతి సావిత్రిలకు లభించాయి. నాన్ టీచింగ్ ఉద్యోగులకు జరిగిన పోటీల్లో ప్రథమ బహుమతి విద్యావతి, కవిత, ద్వితీయ బహుమతి రేణుక, పద్మలు గెల్చుకున్నారు. ప్రోత్సాహక బహుమతి అరుణ్ కుమార్, సామ్యూల్, నిఖిల్ గెల్చుకున్నారు. బహుమతి ప్రధానం త్వరలో జరగబోయే గణతంత్ర వేడుకల్లో ఇస్తామని ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా పాలనాధికారి శ్రావణి, జంతుశాస్త్ర అధ్యాపకులు డా. జ్యోత్స్నలు వ్యవహారించారు. కార్యక్రమంలో సంస్కృతిక శాఖ కార్యదర్శి డా. వెల్దండి శ్రీధర్, పీడీ మల్లేశం, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ పోలీస్ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలి

**నాచారం,జనవరి10,మన సాక్షి**



బీసీ పోలీస్ అధికారులకు ఎస్సై స్థాయి నుండి ఐపీఎస్ స్థాయి వరకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారికి ప్రాదాన్యత గల పోస్టుల్లో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్బంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అన్ని అర్హతలు,సిన్సియారిటీ సీనియారిటీ ఉన్న పదోన్నతులు పోస్టింగ్ విషయాలలో బీసీ పోలిస్ అధికారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేవలం లాబీయింగ్ చేసే వారికి రాజకీయ పలుకుబడి ఉన్న కొంతమంది రెండు కులాలకు మాత్రమే ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. మెజార్టీగా ఉన్న బీసీలకు ఈ విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎంతో ప్రతిభ ఉన్న బీసీ పోలీస్ అధికారులకు లూప్ లైన్లో లేదా విఆర్ లో ఉంచుతున్నారని దయచేసి వారికి ప్రాధాన్యత పోస్టులో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ గౌడ్, గోదా రవి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వైభవం విష్ణు సహస్రనామ పారాయణం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 10 మనసాక్షి**



ఘనంగా వెంకటేశ్వర స్వామి వైభవం విష్ణు సహస్రనామ పారాయణం.

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవ, తోమాల సేవ, అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు జరిగాయి. సుమారు 3000 మంది భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు. విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, జగదీశ్వర్ రావు, మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్, దుర్గారాం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారా దర్శనానికి పోటెత్తిన భక్తులు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 10 మనసాక్షి**



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడి దర్శనానికి వీఐపీల తాకిడి. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు. వీరితోపాటు పెద్ద ఎత్తున వీఐపీలు, అధికారులు, వివిధ పార్టీ నాయకులు శ్రీవారిని దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి వస్తోందనగానే ఉత్తర ద్వార దర్శనమే గుర్తుకువస్తుంది. వైష్ణవాలయాలలో ప్రత్యేకించి ఏర్పాటు చేసే ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే మోక్షం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. అందుకనే ఈ రోజు తెల్లవారుజాము నుంచే ఉత్తరద్వార దర్శనం చేసుకునేందుకు ఉవ్విళ్లూరుతుంటారు. మనం ఇంతగా తపించిపోయే ఉత్తరద్వార దర్శనం ప్రత్యేకత ఏమిటీ అంటే, పాలసంద్రం మీద తేలియాడే విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలంతా ఈ ఏకాదశి తిథినాడు వైకుంఠాన్ని చేరుకుంటారని ప్రతీతి. అందుకనే ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అన్న పేరు వచ్చింది. మూడు కోట్ల ఏకాదశులకూ సమానం కావడం చేతనే ఆ పేరు వచ్చిందన్న వాదనా లేకపోలేదు. వైకుంఠంలోని విష్ణుమూర్తి దర్శనమే ఈ ఏకాదశి నాడు ముఖ్యమైన ఘట్టం కాబట్టి దీనికి వైకుంఠ ఏకాదశి అన్న పేరూ ఉంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్

**వేములపల్లి, జనవరి 10, మన సాక్షి:**



ఆశావర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్ల కు 18 వేల రూపాయలు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న లెప్రసీ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఆశావర్కర్లు అందరికీ వెంటనే హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సంవత్సరాలు గడుస్తున్నా పాలకులు మారుతున్నా ఆశావర్కర్ల పట్ల నేటికి ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేదుకు ఆశావర్కర్ల సాయి శక్తుల కృషి చేస్తున్నా కూడా ఇంకా వారి ప్రధానమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతు న్నాయన్నారు .తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాల్లు రాధిక, రజిత ,రేణుక, నాగమ్మ, ఝాన్సీ, లక్ష్మమ్మ, డీవైఎఫ్ఐ మండల నాయకులు వడ్డగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై దాడి కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**మిర్యాలగూడ, జనవరి 10, మన సాక్షి :**



ఆర్టీసీ డ్రైవర్ పై దాడి చేసి గాయపరిచిన ందుకు వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో చోటు చేసుకుంది. టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగర్జున తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 18 వ తారీఖున మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ లో హైదరాబాదు- మిర్యాలగూడ డిపో బస్సు ను ప్లాట్ ఫాం-03 మీద కు బస్సు డ్రైవర్ గండికోట శ్రీనివాస్ ప్రయాణీకులను తీసుకెళ్ళుటకు తీసుకువస్తుండగా ప్లాట్ ఫాం మీద నూనావత్ అఖిల్ తన బైక్ ని అడ్డంగా పెట్టాడు. సదరు బస్ డ్రైవర్ ప్రక్కకు తీయమన్నందుకు డ్రైవర్ ను దుర్భాషలడుతూ తన యొక్క విధులకు ఆటంకం కలిగించి దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాడు. కాగా నునావత్ అఖిల్ ను శుక్రవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ వారు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. యస్.ఐ రాంబాబు, పి.సి లు లక్ష్మణ్, సమద్ లు రైటర్ లు అక్బర్, రామకృష్ణ, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ వి మోడల్ స్కూల్లో ముగ్గుల పోటీలు

**మిర్యాలగూడ, జనవరి 10 , మన సాక్షి :**



మిర్యాలగూడ పట్టణంలోనిఎస్ వి మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ వాసవి క్లబ్ ఆర్ఈసి ఓరుగంటి శ్యాంసుందర్ విశాలాక్షి ఆధ్వర్యంలో ఎస్ వి మోడల్ హై స్కూల్ నందు ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్ చిన్నారులకు భోగి పండ్లు కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ రీజియన్ 2 ఆర్ సి నకిరేకంటి సత్యనారాయణ, ఐపీసీలు మా శెట్టి శ్రీనివాస్ డైమండ్, మిట్టపల్లి విజయభాస్కరరావు, వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ సామా శ్రీనివాస్ పాల్గొన్నారు . 90 మంది విద్యార్థినిలు మన సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా రంగురంగులతో చక్కగా తీర్చి దిద్దిన ముగ్గులను వీక్షించడం జరిగింది. అనంతరం ఎస్ వి మోడల్ హై స్కూల్ డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్షి జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజులతోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు వాసవి క్లబ్ రీజియన్ 2 వారు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వి మోడల్ హై స్కూల్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులతో పాటు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కోటగిరి లక్ష్మణ్ డైమండ్, క్లబ్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, కోశాధికారి కొండూరు పరమేశ్వర్, వాసవి క్లబ్ జస్టిస్ అడ్వకేట్ ప్రెసిడెంట్ సోమ దిలీప్, దేవరశెట్టి భాస్కర్ పాల్గొన్నారు.

# ఇండ్లు లేనివారికి గుడ్‌న్యూస్..



తెలంగాణలో ఇండ్లులేని పేదలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ వినిపించింది. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తోంది. ఆ సర్వే కూడా 95 శాతం పూర్తికాగా.. అతిత్వరలోనే నిర్మాణ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. ఈ క్రమంలోనే.. మరో కీలక అప్డేట్ ఇచ్చారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఫిర్యాదు కోసం ప్రత్యేక వెబ్ సైట్ తీసుకొచ్చినట్టు తెలిపారు.

తెలంగాణలో ఇండ్లులేని నిరుపేదలకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో తీపికబురు వినిపించింది. ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఇప్పటికే నిర్ణయించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రెండు దశల్లో ఇండ్ల పంపిణీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. మొదటగా మాత్రం స్థలాలు ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేయనున్నట్టు ప్రకటించింది. రెండో దశలో మాత్రం ఇండ్ల స్థలంతో పాటు ఇండ్ల కూడా నిర్మించి ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు సర్కార్ కసరత్తు కూడా చేస్తోంది. లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే చేపట్టగా.. దాదాపు 95 శాతం పూర్తయింది. త్వరలోనే ఇదిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను కూడా ప్రారంభించనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలోనే మరో కీలక అప్డేట్ కూడా ఇచ్చారు.

ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక విషయంలో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో రేవంత్ రెడ్డి సర్కార్.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్ల గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకొచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే.. వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్‌కు మెసేజ్ ద్వారా తెలిజేస్తారని మంత్రి తెలిపారు.

గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుందని.. వాళ్లు వెంటనే ఆ ఫిర్యాదుపై దృష్టి సారిస్తారమని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎలాంటి మధ్యవర్తులకు చోటివ్వకుండా.. అర్హులైన వారికే ఇండ్లు మంజూరయ్యేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటుందన్నారు. వీలైనంత త్వరితగతిన ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. తెలంగాణలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన ఈనెల 8వ తేదీ నాటికి హైదరాబాద్ మినహా 32 జిల్లాలలో 95 శాతం పూర్తికాగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 88 శాతం పూర్తయినట్టు తెలుస్తోంది. త్వరలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి ఇండ్ల నిర్మాణానికి చేపట్టాల్సిన కార్యాచరణపై దృష్టి సారించాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులు సూచించారు. అర్హులైన లబ్దిదారులకే ఇండ్లు అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని.. రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మొదటి విడతలో వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాధలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కార్మికులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**మిర్యాలగూడ, జనవరి 10, మన సాక్షి:**



పట్టణంలోని ఈదులగూడెంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను పరిసర ప్రాంత ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. భక్తులు తెల్లవారుజాము నుంచి గోదారంగ నాద స్వాములను పూజించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డుల కౌన్సిలర్ లు బండి యాదగిరి రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్ల నాగమ్మ వెంకన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

**మిర్యాలగూడ, జనవరి 10, మన సాక్షి :**



ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి వేడుకలు శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాదవి దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అదేవిధంగా సీతారాంపురంలోని గీతా మందిర్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ మంత్రాల రుణాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభం

**మిర్యాలగూడ, జనవరి 10, మన సాక్షి :**



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ (9వ వార్డు)లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అవుట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు, (5 వ వార్డ్) ఈదులగూడెం కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్సాహంగా బ్యాటింగ్ బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ సోషల్ మీడియా కన్వర్ పాతూరి, శరత్ ఆర్గనైజర్ జాస్తి అమర్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ దాత సామాజిక వేత్త మునీర్, టోర్నమెంట్ నిర్వాహకులు చిలివేరు కళ్యాణ్, కుంభం సురేష్, నుమాన్, నిలం సురేష్, కృష్ణ, అనిల్, చింటూ, ఉపేందర్, శివ, సోహెల్, శ్రీను, ఇమ్రాన్, గణేష్, సందీప్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వల్లమల్ల రవికుమార్. చోల్లేటి ప్రవీణ్, బాలు నాయక్, విజయ్, శ్రీను , 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చక్రి నాయక్, జగన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి రివెంజ్ పాలిటిక్స్ మానుకోవాలి

**మిర్యాలగూడ, జనవరి 10, మన సాక్షి :**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రివెంజ్ రాజకీయాలు మానుకుని రైతుల అభివృద్ధి కోసం పాటుపపడాలని నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రైతు రుణమాఫీ 35 శాతం వరకే జరిగిందని, అలాగే రైతు భరోసా బోగస్ అయిందన్నారు. గత వానాకాలం, వేసవి కాలం రెండు సీజన్లు కలిపి పన్నెండు వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, అలాగే రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర పడుతుందని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులందరికి న్యాయం చేయాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ స్వతహాగా రైతు కాబట్టి ఆయనకు రైతుల బాధలు తెలుసునని, రైతుల కోసం రైతు రుణమాఫీ, రైతు బంధు, రైతు బీమా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేటీఆర్ పై రివెంజ్ రాజకీయాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



**మిర్యాలగూడ, జనవరి 10, మన సాక్షి:**

మండలంలోని యాదగిరిపల్లి గ్రామంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, పార్వతి వర్ధిని సమేత అగస్టేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి ఉత్తర ద్వారా ఆలయ నిర్మాణ కర్త మిర్యాలగూడ మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి-మమత కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు. వారి వెంట మాజీ సర్పంచ్ దుండిగల యాదమ్మ శ్రీనివాస్, కర్ణాకర్ రెడ్డి, సతీష్ రెడ్డి గోపి, యాదగిరి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుగుణ, నాగేందర్, ఎల్లయ్య, రవి, ఆంజనేయులు, వెంకన్న, అశోక్, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.